

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 428 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 21 మే 2025 | వెల : 4/-



## జూన్ 5లోగా విచారణకు రండి

- కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు
- ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది
- సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది.

హైదరాబాద్

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంపై విచారణ కమిషన్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో, బీఆర్ఎస్ పాలన సమయంలో కేసీఆర్ సీఎం కాగా, నీటిపారుదలశాఖా మంత్రిగా హరీష్ రావు, ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పనిచేశారు. 15 రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులలో కమిషన్ పేర్కొంది. జూన్ 5వ తేదీలోగా విచారణకు - మిగతా3లో

# ఆ ఆరు ఎవరికి?

- మళ్లీ తెరపైకి కేబినెట్ విస్తరణ అంశం
- గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే
- ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే.
- ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ? ఖరారు మాత్రం కావటం లేదు.



హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంపై మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారం లో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇదే విష యంపై రాష్ట్ర పీసీపీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్న దాటినా ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గం కొలువు దీరలేదు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ? ఖరారు మాత్రం కావటం లేదు. ఈ ఏడాది ఉగాది వేళ తప్పకుండా విస్తరణ ఉంటుందని భావించి నప్పటికీ? జరగలేదు. అయితే తాజాగా మంత్రివర్గ విస్తరణ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనప్రాయంగా ధ్రువీకరించారు. శనివారం నిజామాబాద్ లో మాట్లాడిన ఆయన? పీసీసీ చీఫ్‌గా తనను కేవలం సలహాలు, సూచనలు మాత్రమే అడుగుతారని?. తుది నిర్ణయం మాత్రం పార్టీ హైకమాండ్ దే అంటూ ఓ ప్రశ్నకు జవాబునిచ్చారు. పీపీసీ చీఫ్ ప్రకటన ద్వారా?. మంత్రివర్గ విస్తరణ ఈసారి తప్పకుండా ఉండొచ్చన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతాయి2024, డిసెంబర్ - మిగతా3లో

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



- పాకిస్థాన్‌లో కీలక పరిణామం..
- పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్‌కు పదోన్నతి
- ఫీల్డ్ మార్షల్‌గా ప్రమోషన్ ఇచ్చిన పాక్ ప్రభుత్వం
- దేశంలోనే అత్యున్నత సైనిక హోదాగా గుర్తింపు
- ప్రధాని షెహబాజ్ షరీఫ్ కేబినెట్ సమావేశంలో ఆమోదం
- భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పరిణామం

## విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి

- సుప్రీంకోర్టులో వక్ఫ్ చట్టంపై విచారణ
- మధ్యంతర ఉత్తర్వులపై కేంద్రం కీలక సూచన
- వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంలో విచారణ
- మధ్యంతర ఉత్తర్వులు మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరిన కేంద్రం
- కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు
- కేంద్రం వాదనను వ్యతిరేకించిన పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కపిల్ సిబల్, మనుసింఘ్వీ



### క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు

# తీసుకోవాలి



- ప్రతి పథకం పేదవాడికి అందేలాగా చేస్తున్నాం.
- వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడప గలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండి.
- మండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండి

రాజన్న సిరిసిల్ల

సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ పరిశీలకులు పక్రుద్దిన్ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్లు ,ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా ఎఐసిసి సెక్రటరీ గతంలో ఎన్ఎస్ యు ఐ అధ్యక్షురాలిగా, పార్లమెంట్ సభ్యుడు గా ఇప్పుడు తెలంగాణ ఇన్చార్జి గా మీనాక్షి నటరాజన్ క్షేత్ర స్థాయిలో పార్టీ స్థానిక సంస్థల్లో కూడా విజయం సాధించాలని పార్టీ - మిగతా3లో



### ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది

- బలోచిస్థాన్‌పై సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు..
- 'బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది.
- దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది.

## నిర్లక్ష్యం అంచున డ్రైవింగ్

- రోజురోజుకూ పెరుగుతున్న సెల్ఫ్ యాక్సిడెంట్స్
- సెల్ఫ్ యాక్సిడెంట్లతో రహదారులు రక్తసిక్తం
- మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువగా ద్విచక్రవాహనదారులే
- ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలతో ఫలితం



హైదరాబాద్

రోడ్లపై అడ్డూ అదుపులేని వేగం, అంతకుమించిన నిర్లక్ష్యంతో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. రహదారి ఖాళీగా ఉందని వాహనదారులు ప్రదర్శిస్తున్న తీరు నిండు ప్రాణాలను బలి తీసుకుంటోంది. హైదరాబాద్ లో సెల్ఫ్ యాక్సిడెంట్లు వరుసగా జరగడం తీవ్ర ఆందోళనను పెంచుతోంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం, పరిమితికి మించి వేగంతో దూసుకెళ్లడం, హెచ్చరికల్ని పట్టించుకోకపోవడం వాహనదారుల నిర్లక్ష్యంతో స్వీయ ప్రమాదాలు తరచూ నమోదవుతున్నాయి. నియంత్రణకు తీసుకుంటున్న చర్యలతో మాత్రం ఫలితం ఏ మాత్రం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం(మే 20) ఔటర్ రింగు రోడ్డుపై ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఒకరు మృతిచెందారు. వాహనదారు స్వీయ తప్పిదం, నిబంధనలు పాటించకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను సెల్ఫ్ యాక్సిడెంట్ అంటారు. డ్రంకెన్ డ్రైవ్, సిగ్నళ్లను పట్టించుకోకుండా దూసుకెళ్లడం, ఓవర్ టేక్, అతివేగం, ఆగి ఉన్న

# నా భర్త డీఎంకే లీడర్ల దగ్గరకు నన్ను పంపిస్తున్నాడు

**చెన్నై :** తమిళనాడుకు చెందిన ఒక మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది. రాజకీయా నేతలతో గడపాలని తన భర్త ఒత్తిడి చేస్తున్నాడని, 20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకుల వద్దకు పంపడమే అతని పని అంటూ సంచలన ఆరోపణలు చేసింది. ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ యూత్ వింగ్ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న దేవసేయల్ అనే వ్యక్తి భార్య ఈ ఆరోపణలు చేసింది. 40 ఏళ్ల దేవసేయల్.. తనను రాజకీయ నేతలతో గడపాలని హింసిస్తున్నాడని, తాను ఎవరిని చూపిస్తే వారితో గడపాలని టార్చర్ చేస్తున్నాడంటూ ఆరోపించింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తనను ముక్కలుగా నరుకుతానని బెదిరిస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఈ మహిళ చేసిన ఆరోపణలతో ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ నేతలు ఈ ఆరోపణలపై స్పందించి.. అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు.అరక్కోణం జిల్లాకు చెందిన 20 ఏళ్ల



కళాశాల విద్యార్థిని అయిన ఆ మహిళ, డీఎంకే యువజన విభాగం డిప్యూటీ సెక్రటరీ అని చెప్పుకునే దేవసేయల్ అనే తన భర్త ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే తన కుటుంబ సభ్యులను కాల్చి చంపుతానని బెదిరించాడని కూడా చెప్పింది. ఆమె మాట్లాడుతూ.. "కాలేజీకి వెళ్లే దారిలో అతను నాపై దాడి చేశాడు. నన్ను గాయపరిచాడు, నా ఫోన్‌ను పగలగొట్టాడు. నువ్వు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదు, పోలీసులు నాకు మద్దతు ఇస్తారు అని బెదిరించాడు. అతని కారణంగానే నేను విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాను" అని ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే పార్టీకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది. "20 ఏళ్ల అమ్మాయిలను రాజకీయ నాయకులతో పడుకోబెట్టడమే అతని పని. అతనిపై ఎప్పుడూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నేను ఫిర్యాదు చేస్తానని చెబితే, నన్ను ముక్కలు ముక్కలుగా నరికివేస్తానని బెదిరించాడు. కారులో నన్ను హింసించి, అతను చూపించిన వ్యక్తులతో పడుకోమని చెప్పాడు. అతని బెదిరింపులతో నేను నా ఇంటిని బయటికి రాలేకపోతున్నాను. దాంతో పరీక్షలకు హాజరు కాలేకపోయాను" అని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

# ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోంది

గువాహటి: పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్ స్థితిగతులపై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. కల్లోలిత బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో అపారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఆ ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. ఈ క్రమంలోనే బలోచిస్థాన్ ప్రావిన్స్ దశాబ్దాలుగా ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురవుతోందని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు హిమంత తన 'ఎక్స్' ఖాతాలో ట్వీట్ చేశారు.

"బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీగా ఖనిజ సంపద ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోంది. దశాబ్దాల తరబడి ఆ ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ ఎక్కువైంది. పాకిస్థాన్‌లోని మొత్తం ఖనిజ సంపదలో 80 శాతానికిపైగా బలోచిస్థాన్‌లోనే ఉండగా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అక్కడ భారీగా రాగి- బంగారు నిక్షేపాలు కూడా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా



ఉపయోగించని సుమారు 5.9 బిలియన్ టన్నుల ఖనిజం, 41.5 మిలియన్ ఔన్సుల బంగారం, 35 మిలియన్ టన్నుల రాగి కూడా ఉంది" అని హిమంత తెలిపారు.

ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్‌లో సుయ్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్లు 1952లో కనుగొనగా.. 2020 నాటికి పాకిస్థాన్‌కు సుమారుగా 56శాతం సహజ వాయువును అందిస్తోందని హిమంత బిశ్వశర్మ చెప్పుకొచ్చారు. బలోచిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవు 770 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగి ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. ప్రభుత్వ రంగ ఉపాధిలో బలోచిస్థాన్ ప్రావిన్స్ వాటా కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రజలు సమృద్ధిగా వనరులు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని వివరించారు. బలోచిస్థాన్‌లో వనరుల కొరత లేదు కానీ.. పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ దోపిడీ అధికంగా ఉందని హిమంత ఆరోపించారు. కాగా.. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పాక్ ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు.

## ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు ప్రమోషన్



భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ పాకిస్థాన్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ఆ దేశ ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దేశంలోనే అత్యున్నత సైనిక హోదా అయిన 'ఫీల్డ్ మార్షల్' గౌరవాన్ని ఆయనకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో జనరల్ ఆసిం మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా నియమించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ పదోన్నతి ద్వారా ఆసిం మునీర్ పాకిస్థాన్ సైనిక చరిత్రలో అత్యున్నత హోదాను అలంకరించిన కొద్దిమంది అధికారుల జాబితాలో స్థానం సంపాదించారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్న నేపథ్యంలో, పాకిస్థాన్ తన సైన్యాధిపతికి ఇలాంటి ఉన్నతస్థాయి పదోన్నతి కల్పించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా సవాళ్ల నేపథ్యంలో సైన్యం పాత్ర కీలకంగా మారిన సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండ చరియలు..

# చిక్కుకుపోయిన వందలాది యాత్రికులు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్-మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితో పాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయకచర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు



వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్- మానస సరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. '50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలి వెళ్తాయి' అని వెల్లడించింది. యాత్ర కోసం దరఖాస్తులను %ఎ.ఎ.ప్రశీజ.ఱఅ%లో సమర్పించవచ్చని, కంప్యూటర్ జనరేటెడ్ విధానం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది.

కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణల కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గతేడాది రష్యాలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెటచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే కైలాస్- మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు. సాక్షాత్తూ పరమశివుడు నివాసముంటాడని విశ్వసించే చోటు కైలాస పర్వతం బ్రహ్మ ముహూర్తంలో దేవతలు స్నానమాచరించే ప్రాంతంగా విశ్వసించే మానస సరోవరం సరస్సు అక్కడికి చేరువలోనే ఉంటుంది. టిబెట్‌లోని ఈ రెండు సుమనోహర పుణ్యక్షేత్రాలు హిందువులతో పాటు జైనులు, బౌద్ధులకూ అత్యంత పవిత్రమైనవి. ఏటా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కైలాస-మానస సరోవర యాత్రలో పాల్గొంటారు.

# విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలి

వక్ఫ్ చట్టం 1995లోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయదలచుకుంటే, వాటిని కేవలం మూడు కీలక అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. గతంలో ఈ కేసును విచారించిన ధర్మాసనం గుర్తించిన మూడు అంశాలకే ప్రస్తుత విచారణను కూడా పరిమితం చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ సమాధానాలను, అఫిడవిట్‌ను దాఖలు చేసిందని ఆయన గుర్తుచేశారు. అయితే, పిటిషనర్లు తాజాగా దాఖలు చేసిన లిఖితపూర్వక సమర్పణల్లో మరిన్ని కొత్త అంశాలను లేవనెత్తుతున్నారని, ప్రస్తుతానికి విచారణను ఆ మూడు అంశాలకే పరిమితం చేయాలని ఆయన అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ వాదనలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు.



సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ... సొలిసిటర్ జనరల్ చేసిన విజ్ఞప్తిని అంగీకరించలేదు. విచారణ పరిధిని కుదించవద్దని వారు కోరారు. గతంలో ఏప్రిల్ 17న జరిగిన విచారణ సందర్భంగా బై-యూజర్ సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అదేవిధంగా, వక్ఫ్ బోర్డులలో ఎటువంటి కొత్త నియామకాలు చేపట్టబోమని కూడా అప్పట్లో కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించిన మూడు అంశాల్లో మొదటిది, వక్ఫ్ బై యూజర్ లేదా వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారానికి సంబంధించినది. ఇక రెండో అంశం, రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లిం వర్గాలు వ్యతిరేకించడం. మూడోది, వక్ఫ్ ఆస్తుల సర్వే బాధ్యతను సర్వే కమిషనర్ నుంచి జిల్లా కలెక్టర్‌కు బదిలీ చేసే నిబంధనపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు.

## పాకిస్తాన్‌లో ఘంటసాలసాంగ్

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ లో ఓ ప్రాచీన ఆలయంలో మన ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన పాట వినిపించడం తెలుగు రాష్ట్రాల్లో వైరల్ అవుతోంది. గూఢచర్యం ఆరోపణలతో అరెస్టైన భారతీయ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గతంలో షూట్ చేసిన ఓ వీడియో ద్వారా ఈ ఆసక్తికర దృశ్యం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో యూట్యూబ్ లో చక్కర్లు కొడుతోంది. సంబరంగా షేర్ చేసుకుని మరీ చూస్తున్నారు సంగీత ప్రియులు. హర్యానాలోని హిసర్ కి చెందిన 33 ఏళ్ళ జ్యోతి మల్హోత్రాకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో వీడియోస్ చేస్తుంటుంది. ట్రావెల్ విత్ జ్యో పేరుతో యూట్యూబ్ చానెల్ ఉంది. పహల్గాం దాడి జరగడానికి రెండు నెలల ముందు ఆమె కటాస్ రాజ్ గుడిలో ఓ వీడియో షూట్ చేసింది. అక్కడ శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి. జ్యోతి ఆంజనేయుడి ఆలయంలోకి వెళ్లగానే అక్కడ తెలుగు పాట వినిపించంది. ప్రఖ్యాత గాయకుడు ఘంటసాల పాడిన భూకైలాస్ శినమాలో రాముని అవతారం పాట అది. రాముని అవతారం రఘుకుల సోముని అవతారం అంటూ ఆంజనేయుడి ఆలయంలో కూర్చుని ఓవ్యక్తి పాడుతున్న వీడియోని షూట్ చేసింది జ్యోతి. 50 నిముషాల 52 సెకెన్లు ఉన్న ఈ ట్రావెల్ వీడియోలో 6 నిముషాల 50 సెకెన్ల దగ్గర తెలుగు పాట మీరు వినొచ్చు. పాకిస్థాన్ కోసం గూఢచారిగా మారిందన్న ఆరోపణలతో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అరెస్ట్ చేశారు. ఢిల్లీలో పాక్ హై కమిషన్‌కు చెందిన డానిష్ అనే ఉద్యోగితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో ఆమె పాకిస్తాన్ కోసం గూఢచారిగా పని చేయటం ప్రారంభించిందనే ఆరోపణలున్నాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనకు రెండు నెలల ముందు జ్యోతి పహల్గాం వెళ్లి వీడియోస్ తీసినట్టు సమాచారం. ఆ సమాచారాన్ని పాకిస్థాన్ ఏజెంట్లకు చేరవేసిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడి జరగడానికి జ్యోతి పంపిన వీడియో కూడా కారణం కావొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత నెలకొన్ని ఉద్రిక్తతక సమయంలోనూ ఆమె ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలో అధికారి డానిష్ తో టచ్ లో ఉన్నట్టు నిర్ధారణ అయింది. కేవలం పాకిస్థాన్ లో మాత్రమే కాదు.. జ్యోతి పలుమార్లు పాకిస్థాన్ లో పర్యటించింది, ఓసారి చైనా కూడా వెళ్లొచ్చినట్టు పోలీసులు వెల్లడించారు.దేశానికి సంబంధించిన సున్నితమైన విషయాలు పాకిస్తాన్‌కు చేరవేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియా అకౌంట్స్ పై నెటిజన్లకు ఫోకస్ పెరిగింది. ఇందులో బాగంగా వీడియోస్ లో ఈ తెలుగు పాట వెలుగుచూసింది. పరాయిదేశంలో అందులోనూ పాకిస్థాన్ లో ఆలయంలో ఘంటసాల పాట వినిపించడం తెలుగువారిని ఆనందంలో ముంచెత్తుతోంది.

## 7 నెలలు.. 25 పెళ్లిళ్లు...

## భోపాల్‌లో పెళ్లి ముఠా

**జైపూర్ :** ఓ మహిళ కేవలం 7 నెలల్లోనే ఏకంగా 25 మందిని పెళ్లి చేసుకుంది. వామ్మో అంత మందిని ఎందుకు చేసుకుంది అని మీకు డౌట్ రావొచ్చు. ఆ పెళ్లిళ్ల వెనుక పెద్ద స్కామ్ ఉంది. అదేంటో తెలిస్తే.. పెళ్లి కానివారికి పెళ్లి సంబంధం వచ్చిందంటేనే గుండెలు జారిపోతాయ్. వయసు పైబడుతున్నా ఇంకా పెళ్లి కాని యువకులను టార్గెట్ చేసి, పెళ్లి చేసుకుని విలువైన వస్తువులతో ఉడాయిస్తున్న మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు.భోపాల్‌లో సవాయ్ మాధోపూర్ పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆ మహిళ కేవలం 7 నెలల వ్యవధిలోనే 25 మంది యువకులను పెళ్లి చేసుకొని మోసం చేసినట్లు బయటపడింది. అయితే ఈ స్కామ్‌లో ఆ మహిళ ఒక్కతే కాదు.. ఆమె వెనుక పెద్ద గ్యాంగే ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌కు చెందిన అనురాధ పాశ్వాన్ (23) గతంలో ఓ ఆసుపత్రిలో పనిచేసింది. భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకున్న అనురాధ.. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌కు మకాం మార్చింది. భోపాల్‌లో నివసిస్తూ ఓ పెళ్లిళ్ల ముఠాతో చేతులు కలిపింది. పెళ్లి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న యువకులను ఈ ముఠా సభ్యులు లక్ష్యంగా చేసుకునేవారు. ఒక మంచి పెళ్లి సంబంధం ఉందని చెప్పి అనురాధ ఫొటో చూపించేవారు. ఆ తర్వాత చట్టబద్ధంగా వివాహం జరిపించి, పెళ్లి చేసినందుకు భారీగా కమీషన్ తీసుకునేవారు.అనురాధ కొద్దిరోజులు అత్తారింట్లో ఉండి, వీలు చిక్కగానే బంగారం, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులతో రాత్రికి రాత్రే ఉడాయించేది. ఇలా వివిధ రాష్ట్రాల్లో 7 నెలల్లో 25 మందిని మోసం చేసింది. సవాయ్ మాధోపూర్‌కు చెందిన విష్ణు శర్మ అనే వ్యక్తి మే 3న ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. సునీత, పప్పు మీనా అనే ఇద్దరు ఏజెంట్లకు రూ.2 లక్షలు చెల్లించి అనురాధతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నానని, ఏప్రిల్ 20న స్థానిక కోర్టులో వివాహం చేసుకున్నానని విష్ణు శర్మ చెప్పాడు. అయితే ఇంట్లోని విలువైన వస్తువులతో అనురాధ మే 2న పారిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సినీ ఫక్కీలో ఓ కానిస్టేబుల్‌ను పెళ్లికొడుకుగా పంపారు. ఏజెంట్‌తో సంప్రదింపులు జరపగా.. అనురాధ ఫొటో పంపించాడు. డైరెక్ట్‌గా కలిసి మాట్లాడాలని చిరునామా తీసుకున్న కానిస్టేబుల్.. ఆ వివరాలను ఉన్నతాధికారులకు అందించాడు. దీంతో పోలీసులు రెయిడ్ చేసి అనురాధను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాలో రోష్ని, రఘుబీర్, గోలు, మజ్‌బూత్ సింగ్ యాదవ్, అర్జున్ అనే మరికొందరు నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.


## ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పదవికాలం మరోసారి పొడిగింపు

**ఢిల్లీ:** ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ తపన్ కుమార్ డేకా పదవీకాలం మరోసారి పొడిగించారు. ఆయన పదవీకాలాన్ని మరో ఏడాది వరకు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి ఉత్వర్తులు కూడా జారీ చేసింది. ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కేసులను సమర్థంగా పరిష్కరించిన తపన్ కుమార్



పదవీకాలం గతేడాది పొడిగించారు. తాజాగా మరోసారి పొడిగించారు. జూన్ 2026 లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. హిమాచల్ ప్రదేశ్ కేడర్‌కు చెందిన డేకా 1988 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన గతంలో రెండు దశాబ్దాల పాటు ఐబీ ఆపరేషన్స్ విభాగానికి అధిపతిగా వ్యవహరించారు. 2008 ముంబయి 26/11 ఉగ్రదాడి సమయంలో కౌంటర్ ఆపరేషన్‌కు బాధ్యత వహించారు.

## 'ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వండి': ఎంపీ ట్వీట్




బెంగళూరులో ఆదివారం (మే 18) ఉదయం 8:30 గంటల నుంచి సోమవారం (మే 19) ఉదయం 8:30 గంటల మధ్య 24 గంటల వ్యవధిలో 105.5 మి.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షం నగరాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రయాణం ఇబ్బందిగా మారింది, ఆఫీసులకు వెళ్లలేక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో బెంగళూరులోని అన్ని కంపెనీలు రెండు రోజులు వర్క్ ఫ్రమ్ సదుపాయం అందించాలని బీజేపీ ఎంపీ పీసీ మోహన్ ట్వీట్ చేశారు. భారీ వర్షాల కారణంగా.. కాగ్నిజెంట్ కంపెనీ ఈరోజు (మే 20) తన ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోమ్ చేయమని చెప్పింది. అమెరికాకు చెందిన ఈ కంపెనీ.. బెంగళూరులో 40,000 మంది ఉద్యోగులను నియమించింది. ఇన్ఫోసిస్ ఇప్పటికే మూడు రోజుల వర్క్ ఫ్రమ్ ఆఫీస్ విధానాన్ని అనుసరిస్తోంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టెక్ కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భారీ వర్షం కారణంగా, సిల్క్ బోర్డ్.. రూపేన అగ్రహార మధ్య హొసూర్ రోడ్డును బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు ఈరోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు తాత్కాలికంగా మూసివేశారు.

# క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడప గలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండి. మండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండి మీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. గతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్ల కి 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ ,ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీది గ్రామ,మండల, జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి. నీటిపారుదల పథకాలు కలికోట సూరమ్మ, అప్పర్ మానరు పనులు పూర్తి చేస్తున్నాం. శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నాం ఆర్థికంగా చిన్నాభిన్నం చేసి పోయారు కొంత ఇబ్బంది ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరుడు తెలుసుకునేలా చేయడం జరిగింది ప్రతి పథకం పేదవాడికి



అందేలాగా చేస్తున్నాం.

నిన్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాం సోలార్ ద్వారా మోటార్ సిస్టమ్ అమలు చేస్తున్నాం నిన్న 12600 కోట్లతో అచ్చంపేట లో ఈ పథకం ప్రారంభించుకున్నాం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూం సంక్షన్ చేస్తే 200 ఇల్లు కూడా నిర్మించలేదు.. 230 ఇల్లు ములకనురు సీఎం దత్తత తీసుకున్న గ్రామం వె ఉన్నాయి మేము ఒక సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం పేదలల్లో పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి మన ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేస్తుంది. వేములవాడ నుండి ముంబై కి ఏసీ బస్సు పోయేలా ప్రారంభం చేసుకుంటున్నాం. వేములవాడ ఆలయ అభివృద్ధి లో శృంగేరి పీఠాధిపతి చెప్పిన సలహా మేరకే విధంగానే జరుగుతుంది. ఇందులో వ్యక్తిగత రాజకీయ అవకాశాలు లేవు వేములవాడ ఆలయ అభివృద్ధి లో వ్యాపారాలు ఇబ్బందులు పెట్టాలని మాకు లేదు. పూజ కార్యక్రమాలకు ఇబ్బందులు లేవు భక్తుల మనోభావాలు మేరకే ఆలయ అభివృద్ధి జరుగుతుంది. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి మండలాలు గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలి అనుబంధ సంఘాలు, యువజన సంఘాలు బలోపేతం కావాలి.

# ఆ ఆరు ఎవరికి?

-మొదటిపేజీ తరువాయి

7వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినా ఇంకా 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఆశావాహులు కూడా అలక పూనుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పూర్తిస్థాయి కేబినెట్ ను ఏర్పాటు చేయాలని పార్టీలోని నేతలంతా కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత? కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా భర్తీ చేయాలని భావించినప్పటికీ లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేసింది. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం?. ఎన్నికలపై ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు రావటంతో మళ్లీ పాలనపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇదే సమయంలో పూర్తిస్థాయి కేబినెట్ టీమ్ తో ముందుకెళ్లాలని భావించినప్పటికీ? పలు కారణాల రీత్యా వాయిదా పడుతూ వచ్చింది.మంత్రివర్గ విస్తరణ చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా? వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు కూడా వీటిని ఆశిస్తున్నారు. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. ఇక్కడ్నుంచి పార్టీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేబినెట్ లో కొనసాగుతున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఒకరికి మాత్రమే ఛాన్స్ దక్కే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచి మాత్రమే ఖాతా తెరిచింది. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఆయన సిటీ నుంచి కేబినెట్ బెర్త్ ను కోరుతున్నారు. ఆయనే కాకుండా పలువురు నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ కోణంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరును పరిశీలనలో ఉంది. దాదాపు ఆయనకు ఖరారయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇక ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించే ఛాన్స్ ఉంది. ఈ కోణంలో ఒక్కరిద్దరి పేర్లు బలంగా తెరపైకి వస్తున్నాయి. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో?. వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. ప్రస్తుత కేబినెట్ లో మైనారీవర్గాలకు చెందిన మంత్రి లేరు. దీంతో విస్తరణలో తప్పకుండా మైనార్టీ కోటా నుంచి ఒకరికి ఛాన్స్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.ఆరు ఖాళీలు మాత్రమే ఉండి? ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై పార్టీ అధినాయకత్వం లోతుగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు పరిశీలించిన హైకమాండ్?. త్వరలోనే పలువురి పేర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అవసరమైతే నాలుగు ఖాళీలను మాత్రమే భర్తీ చేసి? మరో రెండు ఖాళీలను తర్వాత భర్తీ చేసే అవకాశం ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటిపై ఈనెలాఖారులోపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# వివాదాల్లో ఎంపీ రఘునందనరావు

**మెదక్ :** ఇన్నాళ్లపాటు తన వాగ్దాటితో.. ప్రత్యర్థులను ముప్పు తిప్పులు పెట్టే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఒక్కసారిగా ఇబ్బందుల్లో పడ్డారు. ఓ భూ వివాదాన్ని గులాబీ సోషల్ మీడియా తెరపైకి తీసుకువచ్చింది.వివాదాన్ని గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా సంస్థ రఘునందన్ రావు ప్రమేయం ఉందన్నట్టుగా భూముల వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఆ సోషల్ మీడియా ఎక్స్ ఫోజ్ చేసిన వివరాల ప్రకారం.. 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు అక్రమంగా కొట్టేసారట. ఆ భూములు మొత్తం కూడా అసైన్డ్ వట. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘునందన్ రావు అక్రమంగా ఈ భూములను తన పేరు, మన కుటుంబ సభ్యుల పేరు మీద చేయించుకున్నారట. దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట్ ? భూమ్ పల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలోని వడ్డెర, దళిత కుటుంబాలకు సంబంధించిన 84 ఎకరాల లావుణి భూమి ఉన్నది. ఇది అసైన్ రకానికి చెందినది. అయితే ఈ భూములను రఘునందన్ రావు కొనుగోలు చేసినట్టు భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఆ ఆరోపణలకు తగ్గట్టుగానే.. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం కూడా తెరపైకి కీలకమైన ఆధారాలను తీసుకొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని రఘునందన్ రావు క్లియర్ పట్టా చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూభారతిలో అసైన్డ్ భూములు పట్టాగా మార్చుకునే అవకాశం ఉందని.. అందువల్లే రఘునందన్ రావుకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది.84 ఎకరాల చుట్టూ రఘునందన్ రావు కంచె వేశారట. అక్కడికి ఎవరూ వెళ్లకుండా బౌన్సర్లతో సెక్యూరిటీ ఏర్పాటు చేశారట.. దీనిపై వట్టెం రామకృష్ణ అనే న్యాయవాది కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ భూముల బాగోతం బయటికి వచ్చిందని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది?ఈ



వ్యవహారం బయట పెడితే మీడియా సంస్థలకు నోటీసులు పంపిస్తున్నారని.. కేసులు వేసి బెదిరిస్తామని రఘునందన్ రావు భయపెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. ఇక ఇటీవల కేటీఆర్ కూడా పేరు ప్రస్తావించకుండా రఘునందన్ రావు పై ఆరోపణలు చేశారు. భూములు తన పేరు, కుటుంబ సభ్యుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ఆరోపించిన తర్వాత ఇంతవరకు ఆ పార్టీ ఒక్క ఆధారం కూడా బయట పెట్టలేదు. కానీ అనూహ్యంగా రామకృష్ణ అనే న్యాయవాది ఈ వివరాలను బయట పెట్టడంతో.. ఇదేదో తమకృషి వల్లే అన్నట్టుగా భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేసుకుంటున్నది. అంతేకాదు ఆ భూములపై డ్రోన్ ద్వారా తీసిన వీడియోలను సోషల్ మీడియాలో తెగ పోస్ట్ చేస్తున్నది. అయితే 84 ఎకరాల భూమిని రఘునందన్ రావు, ఆయన భార్య మంజుల, కూతురు సింధు పేరు మీద చేయించారని భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం ఆరోపిస్తోంది. త్వరలోనే మరిన్ని వివరాలు బయటపెడతామని చెబుతోంది. అయితే రాజకీయ దుగ్ధ తో నేరుగా రఘునందన్ రావు పై ఆరోపణలు చేస్తోంది. అంతేకాదు రఘునందన్ రావు వివరణ లేకుండానే ఏకపక్షంగా ఆరోపణలు చేస్తుంది. అయితే రఘునందన్ రావు మాత్రం లీగల్ నోటీసులు పంపిస్తూ.. సదరు సంస్థలపై పరువు నష్టం దావా వేస్తున్నట్టు చెబుతున్నారు.. చూడాలి మరి ఈ భూముల వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో? అన్నట్టు ఈ భూములను తమ ఇష్టానుసారంగా అమ్మినట్టు అక్కడి రైతులు చెబుతున్నారు.

## పేపర్ బోర్డు పేరుతో రియల్ దందా

**ఖమ్మం :** పరిశ్రమల స్థాపనకు కారు చౌకగా ప్రభుత్వ భూములు పొంది నామమాత్రంగా పరిశ్రమలు స్థాపించినట్టు చేస్తూ ప్రభుత్వ భూము ల్లో అక్రమ వెంచర్లతో స్థిరాస్తి వ్యాపారం జోరుగా సాగుతోంది.భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ పరిసర ప్రాంతంలో యదేచ్ఛగా ప్ర భుత్వ భూముల్లో అక్రమ వెంచర్లు గెలుస్తున్నాయి. సర్వే నెంబరు 137/1. 20 కుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఈ భూమికి త ప్పుడు సర్వే నెంబర్ 137/2/o చూపి ప్రైవే ట్ పట్టా భూమి పేరుతో కాగితాలు సృష్టించారు.2004 సంవత్సరంలో విజయవాడ కు చెందిన నాగ వెంకట శ్రీలక్ష్మి ఈ భూ మిని కొనుగోలు చేసి, బండా రామిరెడ్డి వద్ద నుండి ఓ అట్టల ఫ్యాక్టరీ నిర్మాణం చేశారు. ఈ ఫ్యాక్టరీ కి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. మరో చోట ఉన్న శ్రీ పద్మాలయ పేపర్ బోర్డ్స్ అనే ఫ్యాక్టరీ అ నుమతులను చూపుతూ, ప్రభుత్వానికి చె ల్లించాల్సిన పన్నులకు వేగనామం పెట్టారని ఆరోపణలు వస్తున్నాయి.పద్మాలయ పేపర్ బోర్డ్స్ పాల్వంచ మండలం దంతాల బోర గ్రామానికి చెందిన ఒక గిరిజనుడిని బినామీగా నమోదు చేసినట్లు సమాచారం. ఇటీ వల బినామీ గిరిజనుడికి, కర్మాగారం నిర్వహకులకు మనస్పర్థలు వెలబడటంతో విష యం వెలుగు చూసింది.ఒకవైపు అనుమతు లు లేకుండా అట్టాల ఫ్యాక్టరీ నడుపుతూ, మ రోవైపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ వెంచర్లతో భూదందా సాగుతున్నట్లు తెలుస్తోంది.ఇంత జరుగుతున్న రెవెన్యూ, పంచాయతీ, పరిశ్రమల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం తో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి.గతంలో ఈ స్థలంపై ఎల్ టి ఆర్ కేసులు నమోదైన ఎటు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ కల్పించుకొని చెంచుపల్లి మండలం ఇండస్ట్రియల్ పార్కు ఏరియాలో జరుగుతున్న భూధందా పై సమగ్ర విచారణ జరిపించి

## జూన్ 5లోగా విచారణకు రండి

-మొదటిపేజీ తరువాయి

హాజరు కావాలని కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ డెడ్‌లైన్ ఇచ్చింది. జూన్ 6న హరీష్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం విచారణ కమిషన్ గడువును ఇటీవల పొడిగించింది. ఇప్పటివరకూ 7 పర్యాయాలు కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పీసీ ఘోష్ చైర్మన్‌గా 2024 మార్చిలో కమిషన్ ఏర్పాటైంది. కాళేశ్వరం ప్రాజెక్టులలో అవకతవకలు, లోపాలు, నాణ్యత పరమైన ఆరోపణలపై విచారణ జరుగుతోంది. కమిషన్ ఇదివరకే 109 మంది అధికారులు, ఉద్యోగులు, సంబంధిత వ్యక్తులను విచారించి పలు వివరాలు సేకరించింది. ప్రాజెక్టులో కీలకమైన అప్పటి సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్ రావు, ఈటలను విచారించి మరిన్ని వివరాలు సేకరించాలని కాళేశ్వరం భావిస్తోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు ఈ ముగ్గురికి నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం.

## నిర్లక్ష్యం అంచున డ్రైవింగ్

-మొదటిపేజీ తరువాయి

తదితర కారణాలతో ఇవి జరుగుతాయి.

**40 శాతం ఇవే ఉంటున్నాయి**

హైదరాబాద్ నగర పరిధిలో నమోదవుతున్న తీవ్ర రోడ్డు ప్రమాదాల్లో సగటున 40 శాతం స్వీయ ప్రమాదాలేనని గతంలో పోలీసులు చేసిన అధ్యయనంలో తేలింది.

ప్రమాదాల్లో క్షతగాత్రులు, మృతుల్లో ఎక్కువ మంది ద్విచక్రవాహనదారులే.

రాత్రిపూట నిద్రమత్తుతో వాహనాలు నడపుతూ అప్రమత్తంగా లేకపోవడం, ఎదురుగా వస్తున్న, రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాలను గుర్తించలేక వాటిని ఢీకొడుతుంటారు.

సెల్ఫ్ యాక్సిడెంట్ ప్రమాదాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి కారణం హెల్మెట్ ధరించకపోవడమే.

ఇలా తప్పించుకోవచ్చు..

వాహనాలు నడిపేటప్పుడు ఫోన్‌లో అసలు మాట్లాడకూడదు. కారులో అయితే సీట్‌బెల్టు, బైక్? అయితే హెల్మెట్ తప్పక ధరించాలి.

స్పీడ్ లిమిట్ నిబంధన తప్పనిసరిగా పాటించాలి.

వాహనాల బ్రేకులు, టైర్ల పరిస్థితిని రోజూ తనిఖీ చేసుకోవాలి.

రాత్రిపూట సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కచ్చితంగా మార్గమధ్యంలో విరామం తీసుకోవాలి. దీని వల్ల వాహనదారులకు కొంత ఉపశమనం కలుగుతుంది.

ముందువెళ్లే వాహనానికి కనీస దూరం పాటిస్తే ప్రమాదాలు జరగవు.

## బీటెక్ ఫీజును మించి ఎల్ కేజీ ఫీజు

**హైదరాబాద్ :** కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల లో స్కూల్ ఫీజులు చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. ఇంజినీరింగ్ ఫీజుల కంటే కూడా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ఫీజులు భారీగా ఉంటున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రైవేట్ కాలేజీల్లో ఇంజినీ రింగ్ ఏడాది ఫీజులు రూ.40వేలు నుంచి రూ.లక్ష వరకు ఉన్నాయి. అదే స్కూల్ ఫీజుల విషయానికొస్తే ఏడాదికి లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్ విద్యానగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో ఎల్‌కేజీ ఫీజుకు డొనేషన్ రూ.లక్ష, ఫీజు రూ.1.6లక్షలు ఉంది.మాదాపూర్, కొండా పూర్‌లోని సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ చెప్పే స్కూళ్లలోనైతే ఎల్‌కేజీ ఫీజు రూ.4లక్షల వరకుంటే, ఒకటో తరగతి ఫీజు దాదాపు రూ.4లక్షల నుంచి రూ.6లక్షల వరకు వసూలు చేస్తున్నారు. హిమాయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో ఎల్‌కేజీకి రూ.60వేల వరకు డొనేషన్, రూ.1.5లక్షలు ఫీజును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఇందులో రకరకాల పేర్లతో ఈ ఫీజులను వసూలు చేస్తున్నారు. అడ్మిషన్ ఫీజులని, స్పెషల్ ఫీజు, స్పోర్ట్స్ ఫీజు, డొనేషన్, కంప్యూటర్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, ల్యాబ్ ఫీజులని వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.కొన్ని స్కూళ్లు మాత్రం వీటికి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం.. అడ్మిషన్ తీసుకునేట పుడు డొనేషన్ల లాంటి పేర్లతో ఎలాంటి ఫీజులను వసూలు చేయవద్దు. కానీ, కార్పొరేట్ పాఠశాలలు వీటిని పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఫీజులను ప్రతి ఏటా 20శాతం నుం చి 50శాతం వరకు పెంచేస్తున్నాయి. బడ్జెట్ స్కూళ్లు (చిన్నవి), ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు వేలు, లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఐఐటీ ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్‌లాం టి పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను స్కూ ళ్లు ఆకర్షిస్తున్నాయి. వాస్తవానికి నిబంధనల ప్రకారం స్కూళ్లకు ఈ తరహా పేర్లు ఉండకూడదు. కానీ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్ష ణ లేకపోవడంతో ఇవి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 12వేల వరకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లున్నాయి. ఇందులో 40లక్షల వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఫీజులపై నియంత్రణ ఉండా లని గత కొన్నేళ్లుగా విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ సంఘాలు పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.అయితే ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ కోసం 2017లో కేసీఆర్ ప్రభుత్వం ప్రొ ఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమి టీ వేసింది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఇప్పటికీ ఫీజుల నియంత్రణపై సర్కారు నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఫీజు ల నియంత్రణపై దృష్టిసారించి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించింది. పలు సంఘాల ప్రతినిధులు తమ వాదనలు వినిపించారు. ఏటా 15శాతం ఫీజులు పెం చుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు.ఫీజుల పెంపు 15శాతం మించితేనే ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఆధీనంలోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ సిఫారసులు అమలుచేయాలని కోరారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై దృష్టిపెట్టాలని, చిన్న చిన్న స్కూళ్లను ఇబ్బందులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మరోసారి దీనిపై ప్రభుత్వం సమావేశమై ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు చెబుతున్నాయి

## తీరనున్న 3 జిల్లాల ప్రజల ఆశలు

**నిజామాబాద్ :** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర ఉంది. జాతీయ రహదారి 63 నువ్వు అభివృద్ధి పరుస్తూ నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కృషి మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల హైవే నిర్మాణానికి పర్యావరణ అనుమతులను మంజూరు చేసింది. చాలా కాలం నుంచి ఉన్న ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుంది.దీనికి సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించి మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ 63 నీ నాలుగు లైన్లుగా విస్తరించి, పట్టణాలు మరియు గ్రామాల దగ్గర బైపాస్ నిర్మించబోతున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి అవడానికి రూ.3,850 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కలలు కంటున్న కలలు త్వరలో నెరవేరబోతున్నాయి.ఏళ్ల తరబడి ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రజలు ఎదురుచూస్తున్న హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తాజాగా ఈ రోడ్డు నిర్మాణానికి వీలుగా ఉండే విధంగా అటవీ మరియు పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దాంతో త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులను చేపడతారు. మరో మూడు ఏళ్లలో ఈ హైవే పూర్తవుతుందని తెలుస్తుంది.ఎన్ హెచ్ 63 ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది. ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దీనిని నాలుగు లైన్లుగా నిర్మించాలంటే చాలామంది ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. డబుల్ ట్రాక్ రోడ్లో చాలామంది ప్రమాదాలకు గురయ్యారు. నిత్యం ప్రజల రావణ సరుకు రావణా భారీ వాహనాలతో పాటు అనేక వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తాయి.

# జోన్-3 సివర్ నెట్ వర్క్ ప్రాజెక్టు పనుల పరిశీలన



**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** కోర్ సిటీలో మురుగు నీటి వ్యవస్థ ఆధునీకరణ కోసం చేపట్టిన జోన్-3 సీవర్ నెట్ వర్క్ ప్రాజెక్టు పనులతోపాటు షేక్‌పేట్ జలమండలి కార్యాలయాన్ని ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు.కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహీయుద్దీన్ తో కలిసి సమస్యాత్మకమైన ప్రాంతాల్లో నిర్మాణ దశలో ఉన్న పనుల్ని పరిశీలించారు.మొదటగా టోలిచౌకి ఫ్లై ఓవర్ ప్రధాన రహదారిలో చేపట్టే టన్నెలింగ్ పనులను ఆటంకాలు కాకుండా ఎలా చేపట్టాలో చర్చించారు.ఈ ప్రధాన రహదారిలో ప్రతినిత్యం రద్దీ ఎక్కువగా ఉండడంతో పనులు చేపట్టడం అంత సులువు కాదని అంచనా వేశారు.దాదాపు 8 నుంచి 11మీటర్ల లోతులో జరిగే టన్నెలింగ్ పనులవల్ల ట్రాఫిక్,ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా. వర్షాకాలంలోపే పనులు పూర్తి చేయమని సూచించారు. టన్నెలింగ్ పనులు చేపట్టేటప్పుడు జీహెచ్ఎంసీ,ట్రాన్స్ కో జలమండలి ట్రాన్స్ మిషన్ ఓ అండ్ ఎం అధికారులతో సమన్వయం చేసు కుంటూ నిర్వహించాలన్నారు.పనులు చేపట్టే సమయంలో సరైన భారీకేడ్లు,రక్షణ పరికరాలను ధరించి భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. పైపు విస్తరణ పనులు పూర్తి చేసిన ప్రాంతాల్లో వెంటనే రోడ్డు మరమత్తులు పూర్తి చేయాలని అధికారులకు ఎండీ సూచించారు.అక్కడి నుంచి సమీపంలోని 7 టూంబ్స్ వెళ్లే రహదారిలో చేపట్టే అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ పనులను నివాస గృహాల పటిష్ఠకు ఎలాంటి నష్టం కలగకుండా పనులు ఎలా చెయ్యాలో ప్రతిపాదనలను సమర్పిం చమని ఎండీ అధికారులను ఆదేశించారు. అనంత రం ఎండీ లైన్స్,పరిసర ప్రాంతాల్లో పురోగతిలో ఉన్న పైపులైన్ విస్తరణ పనుల్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వర్షాకాలం సమీపిం చిన తరుణంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా. పనులు చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఎండీ అశోక్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.అంతకుముందు షేక్‌పేట్ జలమండలి కార్యాలయాన్ని సందర్శించా రు.అక్కడ పది సంవత్సరాలక్రితం నిర్మించిన 10 మి.లీ సామార్థ్యం కలిగిన రిజర్వాయర్లను ఇప్పటికి వినియో గంలోకి తీసుకురాకపోవడంపై ఆశ్చర్యం వ్యక్త పరిచారు.వెంటనే రిజర్వాయర్లను వినియో గంలోకి తీసుకుని,ఏయో ప్రాంతాల్లో నీటి సరఫరా చేయవచ్చో సర్వేచేసి వివరాలను సమర్పించాలని ఆదేశించారు.ఈ రిజర్వాయర్లు అందుబాటులో వస్తే షేక్‌పేట్ పరసర ప్రాంతాలలో నీటి సరఫరా మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. అనంత రం ఎండీ అశోక్‌రెడ్డి ఆ ప్రాంగణంలోని నీటిశుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్,ఆపరే షన్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి సీజీఎంలు వినోద్ భార్గవ రాజేందర్,జీఎంలు శ్రీను నాయక్ కుమార్ ప్రాజెక్టు,ఓ అండ్ ఎం అధికారులు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**జోన్-3 సీవర్ నెట్ వర్క్ ప్రాజెక్టు..**

మూసీనదికి ఉత్తరం వైపున కోర్ సిటీలో సీవరేజి వ్యవస్థ ఆధునీకరణ కోసం జోన్ -3సీవర్ నెట్‌వర్క్ ప్రాజెక్టు పనులు చేపడుతున్నారు.4 నియోజకవర్గాల పరిధిలో 33.50 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణానికి సంబంధించి రూ.297 కోట్ల వ్యయంతో జోన్ -3 సీవర్ నెట్‌వర్క్ ప్రాజెక్టులో మొత్తం135 కిలోమీటర్ల పొడవైన పైప్‌లైన్ నిర్మా ణాన్ని జలమండలి చేపడుతోంది.నగరంలోని ఓల్డ్ సిటీలో ఉన్న గోషామహల్, నాంపల్లి కార్వాన్‌తో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీవరేజి వ్యవస్థను ఆధునికీకరించడానికి ఈ ప్రాజెక్టు చేపట్టింది.

**-ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే ప్రాంతాలు:**

టోలిచౌకి,గోల్కొండ,లంగర్‌హౌజ్,సెవెన్ టూంబ్స్ జూబ్లీహిల్స్(కొంత భాగం) మెహదీపట్నం నానల్ నగర్,ఆసీఫ్ నగర్,విజయ్‌నగర్ కాలనీ ఎన్ఎండీసీ కాలనీ మాసబ్ ట్యాంక్,రెడ్ హిల్స్ లక్డీకాపూల్ బజార్‌ఘాట్ నాంపల్లి మల్లేపల్లి బేగంబజార్ తదితర ప్రాంతాలు.మొత్తం పైపులైన్ పొడవు 135 కిలోమీటర్లు కాగా..ఇప్పటి వరకు 133 కిలో మీటర్ల మేర నిర్మాణం పూర్తయింది. ఇందులో 200-300 డయా పైపు లైన్ పనులు పూర్తికాగా 4 కిలోమీటర్లు ట్రంక్ మెయిన్లు నిర్మాణం పురోగతిలో ఉన్నాయి.12 ప్రాంతాల్లో 9 మీటర్లు టన్నెలింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

**ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు:**

సీవరేజ్ వ్యవస్థ పరిధి పెరుగుతుంది.ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాల నుంచి 100 శాతం మురుగునీటి సేకరణ జరుగుతుంది.ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతంలో నాలాల్లోకి,మూసీ నదిలోకి నేరుగా మురుగునీటి ప్రవాహం ఉండదు.ఈ ప్రాంతంలో మెరుగైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది.

# తేనీటితో మానసిక ఉల్లాసం

టీ ఉత్పత్తి చేసే దేశాలలో, ముఖ్యంగా తలసరి వినియోగం సాపేక్షంగా తక్కువగా ఉన్న టీ ఉత్పత్తి చేసే దేశాలలో డిమాండ్‌ను విస్తరించే దిశగా ఎక్కువ ప్రయత్నాలు చేయాలని, సాంప్రదాయ దిగుమతి చేసుకునే దేశాలలో తగ్గుతున్న తలసరి వినియోగాన్ని పరిష్కరించే ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని ఇంటర్ గవర్నమెంటల్ గ్రూప్ ఆన్ టీ పిలుపును తిరిగి నొక్కి చెబుతూ, జనరల్ అసెంబ్లీ మే 21ని అంత ర్జాతీయ టీ దినోత్సవంగా ప్రకటించాలని నిర్ణయించింది. తేనీరు ఒక పానీయం. తేయాకును నీటిలో మరిగించి వచ్చిన ద్రావకాన్ని తేనీరు (టీ) అంటారు. మానవ దేహానికి ఉత్తేజాన్ని కల్గించే ఆహార పదార్థాలలో టీ ప్రథమ స్థానంలో ఉంటుంది. దీనిలో పంచదార, పాలు కలుపుకొని త్రాగుతారు. నిద్ర లేచింది మొదలు నిద్ర పోయే వరకు మనిషి జీవితంలో టీ పాత్ర అమోఘమైంది. నిస్సత్తువగా ఉన్నా, ఉల్లాసంగా ఉన్నా టీ త్రాగడానికి అత్యంత ఉత్సాహాన్ని చూపడం జీవితంలో ఓ అంతర్భాగమై పోయింది. సగటు భారతీయుల్లో దాదాపు సగం మందికి పైగా టీ సేవిస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం మానసిక విశ్రాంతి కోసం కాఫీ సేవించడం అలవాటుగా ఉండేది. ఇళ్ళలో కూడా కాఫీ మాత్రమే వాడుకలో ఉండేది. ఫిల్టర్ కాఫీ బాగా వాడుకలో ఉన్న రోజుల్లో ఇన్‌స్టంట్ కాఫీలు రావడం, వాటితోపాటు పలు రకాల టీ పౌడర్లు మార్కెట్‌లోకి విడుదల కావడం, టీకి జనసామాన్యంలో అధిక వినియోగం ఏర్పడడం, పైగా అది సామాన్య మానవుడికి అందుబాటు ధరలలో లభించడం టీకి మరింత ప్రాధాన్యత పెరగడానికి దోహదపడింది. చరిత్ర ప్రకారం.. టీని క్రీస్తుపూర్వం మొదటిసారిగా 2737లో చైనా చక్రవర్తి షెన్‌నంగ్ కనిపెట్టారు. ఆయన తాగే వేడి గిన్నెలో టీ తేయాకు పడిందట.. దాని నుంచి వచ్చిన టేస్ట్ ఆయనకు నచ్చడంతో మొదట బ్లాక్ టీ పుట్టుకొచ్చింది. ఆ తరువాత టీని...మనం తాగే విధంగా తయారు చేయడానికి 3 సంవత్సరాలు పట్టింది. అలాగే శతాబ్దాలుగా టీని ఔషధంగా వాడుతూ వచ్చేవారు. టీని తాగడానికే కాకుండా.. వివిధ రకాల మందులో విరివిగా ఉపయోగించేవారు. 15వ శతాబ్దంలో నాగరిక ప్రపంచంలో టీ త్రాగడం ప్రారంభ మయ్యింది. 17వ శతాబ్దంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వినిమయ పద్ధతిలో బట్టలు, వెండికి, అనధికారికంగా నల్లమందుకు బదులుగా టీని చైనా నుండి దిగుమతి చేసుకునేది.చైనా నుండి బ్లాక్, గ్రీన్ టీ రకాల విత్తనాలను లార్డ్ మెకార్డెనీ తెప్పించి, భారతదేశంలో 1793 లో కలకత్తా బొటానికల్ గార్డెన్స్‌లో ప్రవేశ పెట్టాడు. ఇవి పశ్చిమ బెంగాల్, కచార్, నీలగిరి ప్రదేశాలలో నాటబడ్డాయి. చాలాకాలం తర్వాత 1823 లో బ్రిటన్‌కు చెందిన బ్రూస్ సోదరులు అస్సాంలో దేశీయంగా తేయాకును కనిపెట్టి నప్పుడు భారతదేశంలో టీ ఉత్పాదన ప్రారంభమయ్యింది. విస్తారంగా టీ వృద్ధి చెందే ప్రాంతాలను వీరు కనుగొన్నారు. ఇవి సింగ్‌ఫో జాతులు తోటల పెంపకంలో మిగిలినవై ఉండవచ్చు. ఈ కొండ ప్రదేశాలలో జనులు టీ ఆకులతో చేసిన నాటు సారాను త్రాగుతూ ఉండేవారు. మొట్టమొదట 1838 లో దిబ్రుఘర్ నుంచి 8 పెట్టెలు ఎగుమతి చేయ బడ్డాయి. ఈ బ్లాక్ టీ సౌచోంగ్, పీకో అని రెండు గ్రేడులుగా చాలా ప్రసిద్ధి పొందింది. చైనాతో 1833 లో ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్తాధిపత్య వ్యాపార సంబంధాలు చెడిపోయి నప్పుడు, ఇంగ్లాండు భారతదేశంలో టీ ఉత్పాదనకు తీవ్ర మైన ప్రయత్నాలు ప్రారంభించింది. 1860 కి చైనా టీ ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వృద్ధిపొందింది. 1880లలో అమెరికాలో మొదటిగా టీ బ్యాగుల వాడకం మొదలైంది. వ్యాపారం నిమిత్తం అక్కడివారికి టీని టేస్ట్ చేయడానికి టీ పొడిని చిన్న బ్యాగుల్లో వేసి ఇచ్చారు. 18వ శతాబ్దం నుంచీ రెండో ప్రపంచ యుద్ధం వరకూ అమెరికాలో గ్రీన్ టీ ఫేమస్. తైవాన్‌లో 1980 నుంచీ బబుల్ టీ అంటే బుడగల టీ వాడకంలో ఉంది. చిక్కటి టీని గిలక్కొట్టి ఇస్తారు. 1904లో వర్జీనియాలో ఐస్‌టీని కనిపెట్టారు. కొన్ని ఐస్ ముక్కలపై టీని పోసి తాగేవారు.నేడు అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ప్రాంతాలు భారతదేశంలో టీని అధికంగా ఉత్పాదించే రాష్ట్రాలుగా ప్రసిద్ధి పొందాయి. భారతదేశపు టీ ఉత్పాదక ప్రదేశాలలో త్రిపుర, కర్ణాటక, మణిపూర్, సిక్కిం, అరుణా చలప్రదేశ్ ముఖ్య పాత్రను వహిస్తున్నాయి. నీలగిరి కొండలలో భారత దేశపు ఉత్తమ రకం టీ ఉత్పాదించ బడుతుంది. మొత్తం సుమారు 98 శాతం టీని ఉత్పాదిస్తున్నాయి. సతత హరితపు మొక్క అయిన టీకి వర్షపాతం అధికంగా ఉండాలి. అప్పుడే అది పుష్కలంగా, సమృద్ధిగా పెరుగుతుంది. దిగుబడి అధికంగా ఉంటుంది. సముద్ర మట్టానికి ఎత్తుగా ఉండే ప్రదేశాలలో పెరిగే టీ ఉత్తమమైనది. కానీ మైదానాలలో పెరిగే టీ వల్ల అధిక ఫలసాయం వస్తుంది. దాదాపు ప్రతి దేశంలోనూ టీ వినియోగంలో ఉన్నా భారతదేశం ఉత్పాదించే టీ వైవిధ్యానికీ, విశిష్టతకూ ప్రసిద్ధి పొందింది. పశ్చిమ బెంగాల్ లోని డార్జిలింగ్ టీ మిక్కిలి నాణ్యమైనది. ఇది సువాసన భరితమైనది. ముఖ్యంగా ఇక్కడి మంచుతో కూడిన హిమాలయ పర్వత వాతావరణ పరిస్థితుల వల్ల, ఈ ప్రదేశంలో భూసార రచనా విధానం వల్ల ఇక్కడ ఉత్పత్తి కాబడే టీకి ప్రత్యేక రుచి, సువాసన సిద్ధిస్తుంది. భారతదేశంలో తేయాకు సాగు ప్రాతిపదికగా అనేక మందికి జీవనోపాధి కలుగుతోంది. ఈ రంగంలో సుమారు 20 లక్షల మంది ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ శ్రామికులు ఉన్నారు. వీరిలో 50 శాతం స్త్రీలు ఉన్నారు. చైనా, జపాన్‌లలో టీ త్రాగడం విస్తారమైన తంతుతో కూడిన ఒక గొప్ప ఉత్సవం గా పరిణమించింది. అక్కడ టీ డికాక్షను కాచి పంచదార, పాలు కలపకుండా త్రాగుతారు. ఒక్కొక్కప్పుడు నిమ్మరసం, పంచదార కలిపి త్రాగుతారు. అమెరికాలో సామాన్యంగా టీలో ఐస్ వేసి, పంచదారతో త్రాగుతారు. భారతదేశం, బ్రిటన్‌లలో పాలు, పంచదార కలిపి త్రాగుతారు. టిబెటియన్‌లు గ్రీన్ టీని ఉప్పు, యాక్ వెన్నతో కొయ్య కప్పులలో త్రాగుతారు. ఆఫ్రికాలో డికాక్షనును చిలికి నురగగా తయారు చేసి త్రాగుతారు. పశ్చిమ ఆసియాలో టీని యాలకులతో కలిపిన డికాక్షన్‌తో త్రాగితే, భారత దేశంలో గుజరాతీలు మసాలా టీ త్రాగుతారు. బ్లాక్ లేక గ్రీన్ టీని ఏలకులు, కొట్టిన బాదంపప్పు కలిపి కహ్వా అని కాశ్మీరీలు త్రాగుతారు. ఇది చాల పుష్టికరమైన, రుచికరమైన పానీయం. గ్రీన్ టీ లేదా ఆకుపచ్చ తేనీరు, అల్లం తేనీరు, తెల్ల తేనీరు, నల్ల తేనీరు, డార్జిలింగ్ టీ ఇలా పలు రకాలుగా ఉన్నాయి. టీ సహజమైన పానీయం. దీనిలో రసాయనిక పదార్థాలుగానీ, కృత్రిమ సువాసనల ద్రవ్యాలుగానీ, ఇతర రంగులుగానీ చేరి ఉండవు. ఇది ఆరోగ్యదాయకమైన, శక్తిదాయకమైన పానీయం. దీనిలో విటమిన్లు ముఖ్యంగా బీ గ్రూప్ విటమిన్లు, రిబోఫ్లేవిన్, నియాసిన్ ఉంటాయి. దీన్లో అతి తక్కువగా లభించే కెఫీన్ మానవ శరీరానికి ఆరోగ్యకరమైనది. అపాయకారి కాదు. తేనీరువల్ల కలిగే ప్రయోజనాలలో, రోజూ టీ తాగేవాళ్లలో ఎముకలు బలంగా ఉంటాయి. బ్లాక్ టీ తాగేవారిని ఫ్లూ జ్వరాలు లాంటివి అంత త్వరగా దరిచేరవు. రోజూ మూడు నాలుగు కప్పుల టీ తాగేవారిలో గుండె పోటు ప్రమాదం 21 శాతం తగ్గుతుంది.

## సంపాదకీయం

# మానవాళికి ఉపద్రవంగా ఉగ్రవాదం

ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రపంచాన్ని కుదిపేస్తున్నది. అకారణ చట్టవ్యతిరేక హింసాత్మక, ప్రమాదకర, విధ్వంసక ఘటనలకు పాల్పడి ప్రజల్లో భయాందోళనలా కల్పించాన్ని ఉగ్రవాదం అని పిలుస్తాం. అగ్రరాజ్యం అమెరికా నుంచి నిరుపేద దేశాల వరకు అంతటా ఉగ్రవాద దుశ్చర్యలు జరుగుతూనే ఉన్నాయి. మానవీయతను మట్టుపెట్టడమే పాశవిక ఉగ్రవాదుల లక్ష్యం. ప్రపంచంలో అశాంతి రేపడమే వారి అభిమతం. రక్తపాతం అమానవీయమని, ఉగ్రవాదం పాశవిక చర్య అని, తీవ్రవాద ఆలోచనలు పశుత్వానికి నిదర్శనమని తెలుసుకోవాలి. ఉగ్రవాదమే కనిపించని ప్రపంచంలో స్వేచ్ఛగా శాంతి పావురాలు ఎగిరే రోజులు రావాలని ఆశిద్దాం. ఒకరిని అకారణంగా చంపడం పశుత్వం. మానవుడే మరో మానవుడి ప్రాణాలు తీయడం నీచమైన చర్య. ఉగ్రవాదం అంటేనే విధ్వంసం, వినాశనం అని ఉగ్ర మూరు?లు తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదుల దాడుల కారణంగా 2023లో 21, 596 మంది, 2022లో 21,957 మంది, 2021లో 23,712 మంది, 2020లో 29,326 మంది, 2019లో 26,273 మంది, 2018లో 32,864 మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. ఉగ్రవాదం ప్రపంచవ్యాప్తం అయ్యిందని గత హింసాత్మక చరిత్ర రుజువు చేస్తున్నది. అన్ని దేశాలు ఉగ్ర కోరల్లో చిక్కి విలవిల్లాడడం చూస్తున్నాం. గత శతాబ్ద కాలంలో జరిగిన పలు ముఖ్య ఉగ్ర దాడుల వివరాలను చూస్తే ఉగ్ర విషకోరలు ఎంత ప్రమాదకరమో అవగతం అవుతుంది. 1920లో న్యూయార్క్ వాల్ స్ట్రీట్ ఉగ్రదాడుల్లో 40 మంది, 1946లో జెరుసాలెం బాంబు దాడుల్లో 91 మంది, 1961లో పార్సియన్ గల్ఫ్‌లో 238 మంది, 1978లో ఇరాన్ సినిమా రెక్స్ ఫైర్‌ఫాక్స్ 470 మంది, 1983లో బీరూట్ లెబనాన్‌లో 307 మంది, 1988లో స్కాట్‌లాండ్‌లో 270 మంది, 1992లో అర్జంటీనాలో 242 మంది మరణించడం జరిగింది. 1993లో అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూల్చివేతలో ఆరుగురు మరణించగా 1,042 మంది గాయపడడం, 1994లో ర్వండాలో 1,139 మంది, 1997లో అల్జీరియాలో జరిగిన వివిధ దాడుల్లో 1200లకు పైగా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 1998లో టాంజానియాలో 224 మంది, 1999లో రష్యాలో 307 మంది అమాయకులు ఉగ్రవాదుల దాడుల్లో కన్ను మూశారు. 2001లో ఆంగోలాలో 252 మంది, 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన అల్‌ఖైదా దాడుల్లో 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. 2002లో ఇండోనేషియాలో 204 మంది, 2007లో ఇరాక్‌లో 796 మంది 2014లో ఇరాక్‌లో 1,700 మంది, 2014లో ఇరాక్‌లో 953 మంది, 2017లో అఫ్ఘానిస్థాన్ కారు బాంబు దాడుల్లో 150 మంది, 2019లో శ్రీలంకలో 259 మంది, 2020లో ఇథియోపియా 766 మంది, 2022లో నైజీరియాలో 200 మంది, 2023లో పాకిస్థాన్‌లో 101 మంది, 2023లో ఇజ్రాయిల్‌లో 1,207 మంది, 2024లో ఇరాన్‌లో 105 మంది, 2025లో అమెరికాలో 15 మంది, 2025లో భారత్‌లో 28 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు ఇస్లామిక్ ఉగ్రవాదుల చేతుల్లో నిండు ప్రాణాలు కోల్పోయారు. భారతదేశ చరిత్రలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడులు సర్వసాధారణం అయ్యాయి. భారత్‌లో 2007 నుంచి 2017 వరకు ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన 12,002 దాడుల్లో 19,866 మంది అమాయకులు లేదా భద్రతా దళాలు మరణించగా, 30,544 మంది గాయపడ్డారు. భారత్‌లో ఉగ్రవాదులు జరిపిన ముఖ్యమైన దాడుల్లో 1993లో జరిగిన ముంబాయి దాడుల్లో 257 మంది, 2001లో పార్లమెంట్‌పై దాడిలో ఐదుగురు, 2006లో జరిగిన ముంబాయి రైలు దాడుల్లో 209 మంది, 2008 ముంబాయి బాంబు దాడుల్లో 166 మంది, 2016 కె అండ్ కె ఊరి దాడుల్లో 19 మంది సైనికులు, 2019 పుల్వామా దాడుల ఘటనలో 40 మంది సైనికులు, 22 ఏప్రిల్ 2025 పెహల్గామ్ దాడుల్లో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పెహల్గామ్ దుర్ఘటన తర్వాత భారత్ ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రతి చర్యలో భాగంగా పాకిస్థాన్‌లోని 09 ఉగ్ర స్థావరాలు నేలమట్టం కావడం, తదనంతర ఆపరేషన్ సింధూర్ 2.0 దాడుల్లో పాక్‌లోకి ముఖ్య మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడం, తాత్కాలిక కాల్పుల విరమణకు రావడం మనకు తెలుసు. ఇక నుంచి ఏ చిన్న ఉగ్రదాడులా భారత్‌లో జరిగినా, దానిని యుద్ధంగా భావిస్తామని భారత్ పేర్కొనడం సముచితంగా ఉన్నది. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాల్సిందే. ఉగ్రవాదుల్ని నిర్దయగా అంతం చేయాల్సిందే. అభివృద్ధికి ప్రతిబంధకంగా నిలుస్తున్న ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ, ఉగ్రవాదుల కదలికలను కట్టడి చేస్తూ, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలతో దౌత్య సంబంధాలను తుంచుకొని కఠిన చర్యలు తీసుకోవలసిందే. భారత 6వ ప్రధాని రాజీవ్ గాంధీని 21 మే 1991న తమిళనాడు, శ్రీపెరంబుదూర్ నగరంలో ఉగ్ర దళాలు బెల్ట్ బాంబులు ధరించి చేసిన బాంబు దాడుల్లో మరణించడం మనకు తెలుసు. ఈ దుర్ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 21 మే రోజున దేశవ్యాప్తంగా "జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం" లేదా "నేషనల్ ఆంటీ-టెర్రరిజమ్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. ఉగ్రవాద దుష్ప్రభావాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతకు శాంతియుత సన్మార్గం చూపడం, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించడం, ఉగ్రవాదం పట్ల సదస్సులు/చర్చలు/విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రపంచ శాంతి/ఐక్యత/మతసామరస్యాలను నెలకొల్పడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 2025 జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ఉగ్రవాదం వద్దు, శాంతి సహజీవనమే ముద్దు" అనే నినాదాన్ని తీసుకోవడం జరిగింది. నేటి యువత దృష్టిని ఉగ్రవాదం నుంచి దూరం చేయడం, వారిలో దేశభక్తిని రగల్చడం, జాతీయ సమైక్యత ప్రయోజనాలను వివరించడం, ప్రేమ పునాదిగా పౌర సమాజం ముందుకు సాగడం, ఉగ్రదాడుల్లో గాయపడిన వారికి ఆపన్నహస్తం అందించడం, శాంతియుత సహజీవనానికి రాచబాటలు వేయడం ప్రస్తుత కర్తవ్యంగా భావించాలి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టి, మానవీయతను ఆలింగనం చేసుకుందాం.

# ఆసం అఖిల్ పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్






**గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం..**
**ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం..**
**బాయిజమ్మ సాయిసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**బెల్లంపల్లి,మే 20 (సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బెల్లంపల్లి వాస్తవ్యులు ఆసం అఖిల్ జన్మదినం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు ఆసం అఖిల్ ఇచ్చిన ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయిభోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని,గర్భిణీలు, బాలింతలు,రోగులు,అన్నార్తులు,ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ,బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం,సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి జేరిపోతుల చంద్రకళ ఒడ్డూరి రాజకుమారి కొమ్ము లక్ష్మి,సేవకులు పోతరాజుల తిరుపతి సాయి కిరణ్ శివ వెంకటేష్ తిరుపతి శ్రావణ్ హరికృష్ణ సర్జిత్ రమేష్,బబ్లు పటేల్ విగ్నేష్ శివ దాతలు ఆసం అఖిల్,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# భూకబ్జాను అడ్డుకున్న తహసిల్దార్




**జన్నారం,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 20 (సూర్యరేఖ)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తాహసిల్దార్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 374 ప్రభుత్వ భూమిలో కొంతమంది మొరం నుంచి అక్రమానికి పాల్పడుతున్నారు.కొంతమంది స్థానికుల ఫిర్యాదు మేరకు మంగళవారం జన్నారం తాహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి స్పందించి ఆర్.ఐ గంగరాజును అక్కడికి పంపించి విచారించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అడ్డుకున్నారు. కొంతమంది గతంలో తాహసిల్దార్,కలెక్టర్లు తమకు భూమి కేటాయించినట్టుగా పేపర్లు చూపిస్తూ భూమి కబ్జకు గురి చేయడానికి ప్రయత్నించారు. జన్నారం తాహసిల్దార్ వాటిని పరిశీలించి ఇలాంటి కాగితాలు చెల్లవని భూకబ్జాలకు పాల్పడితే చట్టా కిట్టచార్యులు తప్పని హెచ్చరించి భూకబ్జాదారుల నుండి వారు తప్పు చేసినట్టు మరొకసారి ప్రభుత్వ భూమి వైపు కన్నెత్తి చూడకుండా ఉంటామని చెబుతూ కాగితం రాయించుకొని సంతకాలు తీసుకున్నారు.మనం చదివి చేస్తున్న డాక్టర్ను సీజ్ చేసి తాహసిల్దార్ కార్యాలయానికి తరలించారు.

# వ్యవసాయంలో జీవన ఎరువుల తయారీ, వాడకంపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం




**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత, రైతులకు కలిగే లాభాలు,జీవన ఎరువుల తయారీ, జీవన ఎరువుల వ్యాపారం నైపుణ్యం,వ్యాపార ప్రారంభం తదితర అంశాలపై సూచనలు ఇస్తూ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్.ఎం.గోవర్ధన్ మాట్లాడుతూ...విద్యార్థులు కేవలం ఉద్యోగానికే పరిమితం కాకుండా,స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషిస్తూ వ్యవసాయ రంగంలో కొత్త వ్యాపార ఆలోచనలు ప్రారంభించడం ద్వారా తమకే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి కల్పించవచ్చని వివరించారు.శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. త్రివేణి మాట్లాడుతూ. నేలను సారవంతం చేయుటలో నేలసారంను సంరక్షించుటలో జీవన ఎరువుల సామూహిక ఉత్పత్తి,రైతులకు అందజేయుట,వాటి లాభాలు వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేసి నేల సంరక్షణ,పశువులు, మానవ ఆరోగ్య సంరక్షణలో సూక్ష్మజీవుల పాత్రను గురించి తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో జీవన ఎరువులను ప్రయోగశాలలో తయారు చేసుకునే విధానం,వాడే విధానంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోషి లావణ్య,డాక్టర్ డి. శ్రీదేవి,కె.సి దీప్తి,విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో అలు పెరుగని,కపటం లేని సమాజ సేవకులు రోహిన్ రెడ్డి..

**మిత్రకృష్ణ**



**మెహిదీపట్నం,మే 20 (సూర్యరేఖ)**కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ అయిందాల మిత్రకృష్ణ పార్టీ శ్రేణులతో ఖైరతాబాద్ డీసీసీ అద్యక్షులు రోహిన్ రెడ్డి జన్మదినంను పురష్కరించుకుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ...రోహిన్ రెడ్డి విద్యార్థి దశలోనే ఎదిగి మంచి నాయకుడుగా మారే సహజలక్షణాలు ఉన్నాయన్నారు.పేదలకు ఏకష్టము వచ్చిన,ఎప్పుడు పిలిచిన స్పందించి ముందుంటారదని అన్నారు. సామాజిక సేవలో ఆలు పెరుగని,కపటం లేని సమాజ సేవకులు రోహిన్ రెడ్డిని మిత్రకృష్ణ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అభిషేక మిత్ర,నాయకులు ఉమేష్ మహేష్కర్,విజయ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఏబ్లాక్ అధ్యక్ష పదవి ఇవ్వాలని

**పార్టీ పరిశీలకులు పారిజాత నరసింహారెడ్డిని కలిసిన సుర్వి మురళి గౌడ్**



**ఉప్పల్,మే20 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం ఏబ్లాక్ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలు పారిజాత నర్సింహారెడ్డిని సుర్వి మురళిగౌడ్ వారి నివాసంలో మంగళవారం కలిశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్థితిగతుల పై చర్చించడం జరిగింది.అదేవిధంగా ప్రస్తుతం తాను ఉప్పల్ ఏబ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నానని,ఇప్పుడు తనకు ఏబ్లాక్ అధ్యక్ష పదవి కేటాయించాలని బయోడేటా ఇవ్వడం జరిగింది. తనకు ఏ బ్లాక్ అధ్యక్ష పదవి ఇస్తే అధిష్టానం వర్గం చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శాయ శక్తులకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఏబ్లాక్ పరిధిలో పార్టీని మరింత పతిష్టం చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానని వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏ. శ్రీనివాస్ యాదవ్ రామంతపూర్ డివిజన్ ఇంచార్జ్ తవీద బోయిన గిరిబాబు,యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ కో-ఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని స్వంత ఊరులో కలిసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,మే20(సూర్యరేఖ)** కొండారెడ్డిపల్లిలో నూతన ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభహెూత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత నివాసంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు.రానున్న స్థానిక ఎన్నికలకు కష్టపడి పనిచేయాలని, అందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని నేను అండగా ఉంటానని అరుణ్ కుమార్ కు ధైర్యం చెప్పారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జిహెచ్ఎంసిపై కాంగ్రెస్ జెండా ఎగిరి తీరుతుందని అందుకు యువజన కాంగ్రెస్ కష్టపడాలన్నారు.

# రూ.1.86 కోట్లతో చేపట్టిన బైపాస్ రోడ్డు పనులను పర్యవేక్షించిన రజితాపరమేశ్వర్ రెడ్డి





శరవేగంగా కొనసాగుతున్న బైపాస్ రోడ్డు పనులు..

**ఉప్పల్,మే20 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ రహదారికి ప్రత్యామ్నాయంగా రూ. 1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్‌లోని సాయి బాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. మంగళవారం పనులను కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సకాలంలో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. హరిలాల్,డి.ఈ.వెనిల్ గౌడ్,ఏఈ మౌనిక సాయిబాబా కాలనీ అధ్యక్షులు అంజి రెడ్డి,రత్నం చంద్ర రెడ్డి భిక్షపతి సత్తిరెడ్డి శామీర్పేట్ రాకేష్ రెడ్డి,శామీర్పేట్ బల్వంత్ రెడ్డి,శామీర్పేట్ హనుమంతురెడ్డి,బొడిగె మల్లేష్ వీరప్ప,వీరయ్య, తిరుపతి,తుమ్మల రాజేందర్ రెడ్డి,సునీత,సల్లా ప్రభాకర్ రెడ్డి ప్రమోద సువర్ణ పీరాంబి సుమలత లావణ్య సుజాత స్వప్న కవిత లక్ష్మి వసంత జంగరెడ్డి లింగారెడ్డి వెంకటేష్ షమీర్పేట్ వినోద్ రెడ్డి పూజల లక్ష్మణ్ ఉపేందర్ నరేందర్ మల్లేష్ అన్వర్ పాష,నాగూర్ పాష మల్లికార్జున్,నర్సింహ రెడ్డి,వసంత కుమార్ డీసీఎం.శ్రీనివాస్ సురేందర్ రెడ్డి,డీసీఎం వెంకటేష్ వెంకట్ రెడ్డి,కొండల్ రెడ్డి నగేష్, పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను అడ్డుకున్న తహసిల్దార్



**జన్నారం,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మే 20 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయానికి అనుకొని 374 సర్వే నెంబర్లు 5 ఎకరాలు ఎనిమిది గంటల ప్రభుత్వ భూమి ఉంది ఇందులో ఇప్పటికే తాము సృష్టించిన డూప్లికేట్ పేపర్లతోని భూకబ్జా పాల్పడి ఇండ్లు నిర్మించుకున్నారు. దీనిపై చాలామంది ఇప్పటికే ఆర్డీవో,తాహసిల్దార్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్లలో ఫిర్యాదు చేశారు. హైడ్రా సహాయంతో అక్రమ కట్టడాలని తొలగించాలని ప్రభుత్వ భూమిని కబ్జ చేసి అక్రమంగా నిర్మించినటువంటి ఇండ్లను తక్షణమే తొలగించాలని అధికారులను స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వాటిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. గతంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ భూమిపై కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డూప్లికేట్ బాండ్ పేపర్లో సృష్టించి ఇతరులకు అమ్ముకున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏస్టేట్ వ్యాపారుల పెత్తనం చెలాయిస్తూ రోడ్డు వెళ్లే మార్గంలో ఆక్రమ కట్టడాలను నిర్మించారు. వీటిపై స్థానికులు ఫిర్యాదు చేయగా గతంలో ఇక్కడ పని చేసిన లేడీ తాహసిల్దార్ అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అడ్డుకున్నారు. ఇప్పుడు ఇరిగేషన్,రెవెన్యూ డిపార్ట్మెంట్ వాటిపై దృష్టి సారించకపోవడంతో ఈ పెత్తన దారులు మళ్లీ అక్రమ కట్టడాలకు పాల్పడుతుండగా మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకుల ఫిర్యాదు చేశారు. మేరకు జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి స్పందించి అక్రమ కట్టడాలను నిలిపివేసి ఆక్రమ కట్టడాలకు పాల్పడినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,త్వరలో అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని,ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని చట్టరీత్యాచర్యలు తప్పని ఆయన హెచ్చరించారు. అక్రమ కట్టడాలకు పాల్పడుతున్నటువంటి వారిపై ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,మే20(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట సాధన ఉద్యమకారుడు మహ్మద్ ముస్తఫా ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకొని మే 17న పరామర్శించారు. వారి కూతురి పేరున రూ. 25 వేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తా అని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళవారం వారి కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఫిక్స్ డిపాజిట్ బుక్,ను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారుడుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు,సొసైటీ చైర్మన్,లు అందే కొండల్ రెడ్డి,బాపురెడ్డి, మవురంరాజు,పాగాల సతీష్,మాజీ ఎంపిటిసి చింతలస్వామి బాల్ రెడ్డి,రాములు గౌడ్,లక్ష్మినర్సింలు,సూరా మల్లేశం నగేష్,దుర్గయ్య,వైన్స్ తిరుమల్ గౌడ్,శివ,ఎల్లం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతోత్సవాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నీలంరెడ్డి,లను ఆహ్వానించిన ఆలయ ధర్మకర్త



**ఉప్పల్,మే20 (సూర్యరేఖ)** చిలుకేశ్వర గుట్ట పైన ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 22వ తేదీ హనుమాన్ జయంతోత్సవాలు,తృతీయ వార్షికోత్సవ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,సోదరుడు బండారు నీలంరెడ్డి,లను ఆలయ ధర్మకర్త గుడి మధుసూదన్ రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగ్ రావు,ఈరెల్లి రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**నిజాంపేట,మే20(సూర్యరేఖ)**మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో అంతర్గత రోడ్లు బాగోలేనందున రూ. 10లక్షల వ్యయంతో మంగళవారం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...సిసి రోడ్డు నిర్మాణ పనులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డిపిఓ యాదయ్య




**నిజాంపేట,మే20(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి యాదయ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనం,సెగ్రిగేషన్ షెడ్ ను క్రిమాటోరియాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి చెత్త సేకరణ పారిశుధ్యం గురించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు.




**నిజాంపేట,మే20(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో మంగళవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ... ప్రోగ్రాం ఇన్ కెపాసిటీ ఫర్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా 5 రోజులపాటు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో 62 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులకు మంచి విద్యను అందించాలని లక్ష్యంతో శిక్షణ తరగతులు ప్రారంభించా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ వెంకటేష్,శ్రీకాంత్ మహేశ్వర్ పరశురాములు రాజు,ప్రవీణ్, స్వప్న రాజశేఖర్,సాగరిక తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సేవా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకెళ్తాం





**నిజాంపేటలో 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**నిజాంపేట,మే20(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నిజాంపేట మండలానికి సంబంధించి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, లబ్ధిదారులకు రూ.1 కోటి 82 లక్షల రూపాయలను అందించామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండలానికి సంబంధించి 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి అభివృద్ధి సేవ సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. భవిష్యత్ తరాల వారు మంచిగా చదువుకోవాలనే ఉద్దేశంతో రామాయంపేటలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు.మీ కండ్ల ముందే కనిపించేలా సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపడతామని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం రాంపూర్ గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షిల కళ్యాణ మహోత్సవానికి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. గౌడకులస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐ,లు ఇమాద్,ప్రీతి, సీనియర్ అసిస్టెంట్ రమేష్,ఎంపీఓ ప్రవీణ్,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ సుప్రభాత రావు పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,పంజా మహేందర్ మాజీ సర్పంచులు అమర సేనారెడ్డి కొమ్మాట సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ కొమ్మటబాబు మధుసూదన్ రెడ్డి,దేమే యాదగిరి నాగరాజు వినోద్ నాయక్,శ్రీనివాస్ నాయక్, తుమ్మల రమేష్,కాసా రాజేశం,భాస్కర్ గౌడ్ మహేష్ బోయిని చంద్రం,లక్ష్మారెడ్డి,కాకి రాజయ్య సులేమాన్ కరుణాకర్ రెడ్డి,రవి నాయక్ లక్ష్మాగౌడ్ ,కనకరాజు,రిషికేష్,గుమ్మల అజయ్ గరుగుల శ్రీనివాస్,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షిల కళ్యాణ మహోత్సవం







**హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, కంతారెడ్డి తిరుపతిరెడ్డి**

**నిజాంపేట,మే20(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం శ్రీరేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షిల కళ్యాణ మహోత్సవాన్ని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి కంతారెడ్డి తిరుపతి రెడ్డి,లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శ్రీరేణుక ఎల్లమ్మ జమదగ్ని మహర్షిల కళ్యాణ మహోత్సవాన్ని గౌడ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు.గ్రామాలలో ప్రజలు భక్తి మార్గంలో పయనించడానికి ఇదొక మంచి నిదర్శనం అని ఆ రేణుక ఎల్లమ్మ కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గౌడ కులస్తులు వారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పురోహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్,లు బాపురెడ్డి,అందే కొండల్ రెడ్డి బిజ్జాసంపత్,మాజీ ఎంపీటీసీ బాలరెడ్డి,చింతల స్వామి పున్న వెంకటస్వామి మాజీ కోఆప్షన్,లు మహమ్మద్ గౌస్ అబ్దుల్ అజీజ్ చల్మేటి నాగరాజు రాములు గౌడ్ మావురం రాజు ఆకుల మహేందర్ మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు నారాగౌడ్ లక్ష్మీనర్సింలు రంజిత్ గౌడ్ వెంకటేశం తాడెం మల్లేశం, నగేష్, నాయిని లక్ష్మణ్ మహేష్,నగేష్ యాదవ్, యాదగిరి మోహన్ రెడ్డి,గౌడకులస్తులు రాజా గౌడ్, దుబ్బరాజా గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలను వెంటనే పరిష్కరిస్తాం







**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**బెల్లంపల్లి,మే 20 (సూర్యరేఖ)** చెన్నూరు నియోజకవర్గం భీమవరం గ్రామంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యట సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు, మంత్రికి మర్యాదపూర్వకంగా కలిశారు.శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ధరణితో ఏర్పడిన భూ సమస్యలను భూభారతి చట్టంతో పరిష్కరిస్తామని, గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో అనేక సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,కలెక్టర్ కుమార్ దీపక్,ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, యాదవ్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యేకి ఆహ్వానం.



**నిజాంపేట,మే20(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజపల్లి గ్రామంలో ఈనెల 30న సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,లకు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తండావాసులు నరేందర్ నాయక్,విట్టల్ నాయక్, బాల్యనాయక్, కిష్టనాయక్,హరినాయక్,గన్యా నాయక్,రాహుల్ నాయక్,పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**ఎమ్మెల్యే చొరవతో చెక్కు మంజూరు**



**ఉప్పల్,మే20 (సూర్యరేఖ)** నాచారం ఓల్డ్ విలేజ్ కు చెందిన అశోక్ గౌడ్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరడంతో చాలా ఖర్చు అయ్యింది.ఈ విషయమై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని కలవగా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేయించడం జరిగింది.మంజూరైన రూ.24 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ అశోక్ గౌడ్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,కట్ట బుచ్చన్నగౌడ్, భూపాల్ రెడ్డి,కొత్త విజయ్,చందర్ గౌడ్,గణేష్,రాకి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులుగా కాంపల్లి సతీష్ మాదిగ



**బెల్లంపల్లి,మే 20 (సూర్యరేఖ)** మాదిగ హక్కుల దండోరా కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా బెల్లంపల్లి పట్టణ కమిటిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా కమిటిల సమక్షంలో పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.కమిటి వివరాలు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపల్లి సతీష్ మాదిగ,వర్కింగ్ ప్రెసిడెంట్,ఎ.నగందుల నరేష్ మాదిగ,ప్రధానకార్యదర్శి గద్దల కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు సిరికొండ మహేందర్ మాదిగ, కార్యదర్శి కడపాక శంకర్ మాదిగ,రాష్ట్ర, జిల్లా కమిటిల ఆదేశానుసారం పనిచేసి జాతి ఐక్యత కోసం కృషి చేయాలని,కార్యక్రమాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించాలని,నూతన కమిటికి మాదిగ హక్కుల దండోరా శ్రేణులందరు సహకరించాలని కోరారు.

## శంకర్ పల్లి విద్యుత్ శాఖ అధికారుల మొబైల్ నంబర్లు మార్పు..

**విద్యుత్ సమస్యలు ఉంటే ఇకనుండి ఈ నెంబర్లకు ఫోన్ చేయండి..**

**శంకర్ పల్లి,మే19(సూర్యరేఖ)** శంకర్ పల్లి విద్యుత్ శాఖ సెక్షన్ అధికారుల ఫోన్ నెంబర్లు మారాయని మోకిలా విద్యుత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మేడి రమేష్ తెలిపారు.ఇప్పటివరకు ఉన్న విద్యుత్ శాఖ అధికారుల బిఎస్ఎన్ఎల్ మొబైల్ నెంబర్లు ఎయిర్టెల్ కంపెనీకి మారినట్లు ఆయన తెలిపారు.ఇకనుండి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే ఈ నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.గతంలో బిఎస్ఎన్ఎల్ ఫోన్ నెంబర్లు ఉండేవని,ఇకనుండి ఎయిర్టెల్ నంబర్లు వాడుకలో ఉంటాయన్నారు.డిఈ మొబైల్ నెంబర్ 8712469551,మోకిల ఏడిఈ మొబైల్ నెంబర్ 8712469554,అసిస్టెంట్ ఇంజనీర్ (మోకిల) మొబైల్ నెంబర్ 8712469556,అసిస్టెంట్ ఇంజనీర్ (శంకర్ పల్లి)మొబైల్ నెంబర్ 8712469558,చిల్కూరు సెక్షన్ ఏఈ మొబైల్ నెంబర్ 8712469565, మొయినాబాద్ ఏఈ నంబర్ 8712469559,నంబర్లకు ఫోన్ చేసి తన విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి ఏడిఈ రమేష్ తెలిపారు.

# దేశంలో దుంప కూరగాయల వాణిజ్య సాగును భారీగా పెంపొందించేందుకు కార్యాచరణ





భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే

**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** దేశంలో దుంప కూరగాయల వాణిజ్య సాగును భారీగా పెంపొందించుటకు కార్యాచరణ రూపొందిస్తామని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే అన్నారు.సోమ,మంగళవారాలలో రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల వేదికగా జరిగిన దుంప కూరగాయలపై అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కసావలో న్యాచరల్ ఫామింగ్, కందలో డ్రిప్ ఇరిగేషన్ కందలో దూది పురుగు యాజమాన్యానికి జీవ నియంత్రణ పద్ధతులు భూమిలోని మిగిలిన తేమను వాడుకొని దిగుబడి పెంపొందించేలా కార్యాచరణ,అలాగే పొటాషియం మోతాదును తగ్గించే అంశాలపై పరిశోధనలను ముమ్మరం చేస్తామని ఆయన తెలిపారు.గ్రామాలు క్లస్టర్లుగా చేసి దుంప పంటలపై ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.వచ్చే ఐదు సంవత్సరాలలో భారీగా దుంప కూరల జనక రకాలను సేకరించి పరిశీలించాలని శాస్త్రవేత్తలను కోరారు.ముక్తేశి అనే నూతన రకం తెలంగాణ ప్రాంతంలో రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న ఆకుమాడు తెగులును ఎదుర్కొంటుందని రైతులు ఈ రకాన్ని సాగు చేయవచ్చు అని సిఫార్సు చేశారు. అలాగే రబీలో అధిక దిగుబడి ఇవ్వడం తో పాటు జూన్,జూలై నెలలో విత్తుకోవడానికి అనుకూలంగా ఉండే శ్రీకిర రకాన్ని సైతం



తెలంగాణ రాష్ట్రంలో పరిశీలించాలని సిఫార్సులో పేర్కొన్నారు.అధిక కెరటిన్ ఉండే,నారింజరంగు కండనిచ్చే చిలగడ దుంప రకాలను అలాగే అధిక దిగుబడితో పాటు అధిక స్టార్చ్ పదార్థాలు కలిగి ఉన్న రకాలను పరిశీలించి రైతులకు అందించాలని శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. తెలంగాణ దుంప కూరగాయల రైతులతో శాస్త్రవేత్తల బృందం ముఖాముఖిని నిర్వహించింది. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలలో దుంపకూరల సాగు చేస్తున్న మల్కారం,బహదూర్ గూడ, లక్ష్మీ తండ గ్రామాల నుంచి వచ్చిన రైతులతో దేశవ్యాప్తంగా వచ్చిన శాస్త్రవేత్తలు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తక్కువ కాలంలో చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులను ఇచ్చే రకాలు కావాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ దుంప కూరల పరిశోధన సంస్థ డైరెక్టర్ జి.బైజు,ప్రధాన శాస్త్రవేత్త విక్రమాదిత్య పాండే, డాక్టర్ శ్రీ కుమార్,డాక్టర్ కేశవ్ కుమార్, కూరగాయల పరిశోధన సంస్థ హెడ్ డాక్టర్ అనిత కుమారి ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్ డాక్టర్ పిడిగం సైదయ్య,ప్రీతం గౌడ్,నిఖిల్,సురేష్ 20 రాష్ట్రాల నుంచి 50 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో సంక్షేప రామాయణ హవనం





అట్టహాసంగా మన్యు సూక్త పాశుపత హెూమం..

**మందమర్రి,మే 20, (సూర్య రేఖ)** ఆరోగ్యం సంపద,శ్రేయస్సు,దృష్ప్రభావాలు,కర్మ ప్రభావాలు జాతకంలోని ప్రతికూల ప్రభావలు, ఏమైనా దోషాలు ఉంటే తొలగిపోయేందుకు మిథిలా ప్రాంగణంలో మన్యు సూక్త పాశుపత హెూమం నిర్వహించారు.శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణంలో మంగళవారం భక్తి ప్రపత్తులతో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో సంక్షేప రామాయణ హవనం నిర్వహించారు.ఈ సందర్భంగా జీయర్ స్వామి ప్రవచనాలు అందిస్తూ బ్రహ్మ కోరిక మేరకు వాల్మీకి రామాయణం రాశారని చెప్పారు. 16 రకాల సద్గుణాలు కలిగిన మహాపురుషుడు శ్రీరాముడు అయిన సందర్భంగా రామాయణం గ్రంథం రూపంలో లిఖించబడిందని జీయర్ స్వామి స్పష్టం చేశారు. యాగశాలలో శ్రీమద్ రామాయణ మహా యాగం ప్రతి రోజూ నిర్వహిస్తున్నందున మిథిలా ప్రాంగణంలో ఉన్న దంపతుల కోసం ప్రత్యేకంగా సంక్షేప రామాయణ హవనం నిర్వహించడం జరుగుతుందని వివరించారు.101 శ్లోకాలను వేద పండితులు సంక్షేపంగా పారాయణం చేస్తారని ఉద్బోధించారు. ఏడు కాండాలు.24 వేల శ్లోకాలతో నిబిడీకృతమైన రామాయణంలో 5 వందల సర్గలు ఉంటాయని జీయర్ స్వామి వివరించారు.అనంతరం పంచామృతాలు ఫలాలతో ఆంజనేయ స్వామికి అభిషేకం.శ్రీ హనుమత్ కవచ హెూమం జరిపారు.ఈ కార్యక్రమంలో



యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు అనంతచారీ,కుమారా చార్యులు,డింగరి కృష్ణ చైతన్య చార్యులు,శ్రీకాంతా చార్యులు,నవీన్ చార్యులు,నరసింహ చార్యులు,క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు,ఆలయ ధర్మకర్త దివంగత సురేందర్ రావు సతీమణి లక్ష్మీతో పాటు వారి కుటుంబ సభ్యులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బిసి ఐక్య వేదిక సావనీరును శాసనమండలి సభ్యులు,మాజీ మంత్రి ఎలగందుల రమణకు అందజేసిన సబ్యులు..



**మెహిదీపట్నం,మే20 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు ఆడికె మల్లికార్జున్,ఉపాధ్యక్షులు పంబి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి ఆమంచి రాకేష్ కుమార్,గుండేటి శ్రీధర్,ల బృందం మంగళవారం హిమాయత్ నగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శాసనమండలి సభ్యులు,మాజీ మంత్రి ఎలగందుల రమణను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బీసీ ఐక్య వేదిక సావనీరు గ్రంధాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ 2003వ సంవత్సరములో ప్రారంభించి అప్పటి నుండి ఈనాటి వరకు బి.సి.ఐక్యవేదిక కార్యవర్గం అనేక సామాజిక కార్యక్రమాలు బి.సి.కులాలను ఏకము చేయడం బి.సి.కులాల హక్కులు,వారికి ప్రభుత్వం తరపున ఎటువంటి లాభాలను వాటిల్లును అనే విషయం గురించి బి.సి.ఐక్యవేదిక ద్వార అవగాహన కల్పిస్తు చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.

## ముస్లింజాంగ్ పుల్ భూలక్ష్మమ్మ మందిరం నుండి విజయవంతంగా తిరంగ యాత్ర..



**మెహిదీపట్నం,మే 20 (సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉమామహేంద్ర పర్యవేక్షణలో ముస్లింజాంగ్ పుల్ భూలక్ష్మి అమ్మ మందిరం వద్ద గల భగత్ సింగ్ జీ విగ్రహం నుండి బాలగంగాధర్ తిలక్ విగ్రహం,బర్తన్ బజార్ బేగం బజార్ వరకు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా గోషామహల్ నియోజక వర్గం ఎమ్మెల్యే టి.రాజాసింగ్ జి.తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్ర.కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి డా.ఎస్.ప్రకాష్ రెడ్డి,లు పాల్గొని తిరంగ యాత్రను ప్రారబించారు.ఈ తిరంగ యాత్రలో గోల్కొండ జిల్లా పార్టీ,పార్టీ అనుభంద సంఘాల నాయకులు,ట్రేడ్ యూనియన్లు, సొసైటీల నాయకులు,సామాజిక సంస్థలు, నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేసారని,వారికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపు తున్నామని గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉమా మహేంద్ర పేర్కొన్నారు.

## విద్యాప్రమాణాలు మెరుగు పరుచుడంలో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర..

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి,మే19(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంలో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయులను దిశ నిర్దేశం చేయాలని సూచించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు.ఇప్పటికే మొదటి దశ శిక్షణ పూర్తయిందని,రెండవ దశలో 800 మందికి మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ అందించడం జరుగుతున్నదని తెలిపారు.ప్రతి ప్రధానోపాధ్యాయులు సకాలంలో తల్లిదండులతో టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్య పుస్తకాలు,యూనిఫారం సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు,అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జి గంగా కిషన్,ఏసీజీఈ బలరాం,పరీక్షల కార్యదర్శి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలి





**రామాయంపేట,మే20(సూర్యరేఖ)** ఈ వానకాలం అనుకున్న గడువు కంటే ముందుగానే వర్షాలు కురిసే నేపథ్యంలో విత్తన డీలర్లు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలను నిల్వ చేసుకోవాలని ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ డీలర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా రామాయంపేటలోని పలు దుకాణాలలో తనిఖీ నిర్వహించారు.వచ్చే సీజన్ కు సరిపడా ఎరువులు విత్తనాలను ముందస్తుగానే నిల్వ చేసుకొని రైతులకు అందుబాటులో ఉంచాలని,విత్తన చట్టం ప్రకారం ఎరువుల చట్టం ప్రకారం లోబడి మాత్రమే వ్యాపారం నిర్వహించాలని,నియమ నిబంధనలు అతిక్రమించినట్టయితే చర్యలు తప్పవని ఆదేశించారు.ఈ సందర్భంగా రైతులు ఆదికృత లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను ఎరువులను కొనుగోలు చేయాలని చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని సూచించారు.ఈ బిల్లును సీజన్ చివరి వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని,కొందరు గ్రామాల్లో పర్యటిస్తూ విత్తనాలు,ఎరువులను అమ్మడానికి ప్రయత్నిస్తే అలాంటి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని వారి వద్ద ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని రైతులకు సూచించడం జరిగింది.

## కేరళ అలిపి సముద్రంలోని బోటులో ఘనంగా సాక్షి దినపత్రిక సీనియర్ పాత్రికేయులు బుడిగెల బాబురావు జన్మదిన వేడుకలు






**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** సాక్షి దినపత్రిక సీనియర్ పాత్రికేయులు, రాజేంద్రనగర్ జోన్ ఇంచార్జ్,కిస్మత్ పూర్ వాస్తవ్యులు బుడిగెల బాబురావు జన్మదిన వేడుకలు మంగళవారం కేరళ రాష్ట్రంలోని అలిపి వద్దగల సముద్రం బోటులో పాత్రికేయుల కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దేవుడు బాబురావును ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో చల్లంగా కాపాడాలని,సిరి సంపదలు ప్రసాదించాలని కోరుకున్నారు.ఈ జన్మదిన వేడుకలలో బుడిగెల బాబురావు సతీమణి రంజిత, కుమారుడు భవిత్,కూతురు శ్రీచైత్ర,వారితో పాటు పాత్రికేయులు,వారి కుటుంబ సభ్యులు మేకల దామోదర్ రెడ్డి వనిత,అపారెడ్డిగూడెం భీమయ్య, మాధవి మెక్కొండ ప్రేమ్ రాజ్,సుభద్ర,వర్కాల చందు రాధిక,కోరని మహేష్,సుస్మిత,గద్దె యాదగిరి లక్ష్మీ లతో పాటు వారి కుటుంబ సభ్యులు స్నేహ



శృతి శశాంక్ చేతన్ దైవిక్ మోక్షిత శ్రేయాన్



హార్దిక్ లు పాల్గొన్నారు.

# మణికొండలో ప్రజల సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ మణికొండ

**మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల**

**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ మణికొండ దోహదం చేస్తుందని మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ చొరవ చూపుతుందని వివరించారు.మంగళవారం మణికొండలో బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.అందులో భాగంగా మంగళవారం అల్కాపూర్ టౌన్షిప్ స్వామి వివేకానంద పార్క్ సమీపంలో ప్రాంతాలను సందర్శించారు. ముఖ్యంగా దోమల సమస్య నేపథ్యంలో పరిష్కారంగా ఫాగింగ్ చేయాలన్నారు.పందెంవాగు మురికి నీరు నెక్నాంపూర్ చెరువులో చేరకుండా ఎస్టీపీని ఏర్పాటు చేసి నేరుగా మూసిలో కలిపితే దోమల బెడద నివారణ సాధ్యమవుతుందని వివరించారు.అల్కాపూర్ లో జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు.ఆస్తి పన్ను పెంపుదల గురించి అధికారుల నుండి స్పందన విఫలమైందని మున్సిపల్ చట్టం గురించి ప్రజలకు వివరించారు.





వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రతి రోడ్డు ప్రక్కన గల చెత్తా చెదారంను తొలగించి రహదారి కూడలిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు.దీంతో భూగర్భ జలాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.మంచినీటి సరఫరాను సక్రమంగా చేపట్టాలన్నారు. అల్కాపూర్ నుండి వెళ్ళే 100 ఫీట్ల రోడ్డును పుప్పాలగూడలో అడ్డుకున్నారని ట్రాఫిక్ సమస్య తీవ్రముగా ఉందని అందుకు అనుగుణంగా అడ్డంకిని తొలగించి బిఆర్సీ వరకు రోడ్డును కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,యాలాల కిరణ్ రాజేంద్రప్రసాద్,షేక్ ఆరీఫ్,భాను చందర్ సుమనళిని,చెరుకూరి బాలాజీ,ఆరీఫ్ మహమ్మద్ రమణమూర్తి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం..



**కామారెడ్డి,మే19(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కినగర్ లోని శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ, అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని,నేటి అన్నప్రసాదానికి దాతగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముందుకు రావడం జరిగిందని,వారికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు.అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఏర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్ సిద్ధంశెట్టి శ్రీనివాస్,సంతోష్,వినోద్,స్వరూప,లు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్టకు ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**నిజాంపేట,మే20(సూర్యరేఖ)**మండల పరిధిలోని బచ్చురాజపల్లి గ్రామంలో ఈనెల 30న సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి హాజరుకావాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ నాయక్,వినోద్ నాయక్,సుధా మల్లేశం పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ టీపీఎస్ అధ్యక్షునిగా మహ్మద్ సమీర్ ఖాన్ నియామకం..





**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షునిగా మహమ్మద్ సమీర్ ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...పార్టీ సేవాదల్ అధ్యక్షునిగా సమీర్ సంపూర్ణంగా పని చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ...సేవాదల్ తరపున ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.తనకు ఈ అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి పని చేస్తానని వివరించారు.

# జులై 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయండి






**జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసనలు..**

**జాతీయ కార్మిక సంఘాలు**

**మందమర్రి,మే20(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.మంగళవారం ఏరియాలోని కేకే 5గనిపై జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెఏసి నాయకులు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చడాన్నీ నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 20న తలపెట్టిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెను పాకిస్తాన్ భారత్ యుద్ధ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మిక సంఘాలు సమ్మెను వాయిదా వేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు.సమ్మెను వాయిదా వేసిన సంఘాలు ఇదే రోజున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు,జేఏసీ నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి గనులపై మంగళవారం నిరసన తెలిపారు.అనంతరం గని కార్మికులతో కలసి ఇన్చార్జి మేనేజర్ రమేష్ కు ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలెంద్ర సత్యనారాయణ ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి, ఏఐటియుసి బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఉపాధ్యాయులకు శిక్షణ







**పరిశీలించిన విద్యాధికారి శంకర్ రాథోడ్**

**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** ప్రస్తుతం విద్యా వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదాద్దాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి అండ్ కోర్స్ డైరెక్టర్ శంకర్ రాథోడ్ అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణలో భాగంగా ప్రోగ్రామ్ ఆన్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ అంశంపై రాజేంద్రనగర్ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి అండ్ కోర్స్ డైరెక్టర్ శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో అత్తాపూర్ ఎడిఫై వరల్డ్ స్కూల్లో నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంకు 135 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ శిక్షణా కార్యక్రమానికి రాజేంద్రనగర్ హైదరాబాద్ విజయలక్ష్మి సందర్శించి శిక్షణ తరగతుల నిర్వాహణ ఉపాధ్యాయుల హాజరు,వసతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఆర్పీ పుష్పరాగం,ఎమ్మార్పీలు మహేశ్వర్ అనిల్ సంతోషి రోహిణి రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి రంగారెడ్డి జిల్లా టాపర్‌కు సన్మానం



**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** పదవ తరగతిలో రంగారెడ్డి జిల్లా టాపర్‌ను పాపిశెట్టి కార్తీక్ టాపర్‌గా నిలువడంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు సన్మానించారు.కార్తీక్ శ్రీనివాస్ గుప్తా కుమారుడు విశేషం.ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో రంగారెడ్డి జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించడం అభినందనీయమైన విషయమని పలువురు అభినందించారు.ఈ ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం తరపున కార్తీక్ కు రూ.21 వేలు ప్రోత్సాహకంగా అందించారు.అలాగే కొందరు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు కూడా విరాళం రూ.51 వేలు ఇవ్వగా మొత్తంగా రూ.71 వేలను సంస్థ చైర్మెన్ సోమ శ్రీనివాస్ గుప్తా అందించారు.ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలు ఉపాధ్యాయులు నవారు మాణిక్యం రెడ్డి,సంఘం వ్యవస్థాపకులు రంగా ప్రభాకర్ గుప్తా,సంస్థ వైస్ చైర్మన్ సరాబు అనంతం గుప్తా,కల్యాణ మండపం అధ్యక్షులు సిరంగి బుచ్చయ్య గుప్తా, సంస్థ కోశాధికారి కొండా క్రిష్ణయ్య గుప్తా,డైరెక్టర్ ఓరుగంటి మల్లేష్,ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి యన్మన్గండ్ల విజయ్ కుమార్ గుప్తా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వనమాల సురేష్ గుప్తా,సోమ అశోక్ గుప్తా,సోమ సందీపు గుప్తా,ఉప్పల శివ గుప్తా,పూరి శ్రీనివాస్ గుప్తా సూరిశెట్టి కృష్ణ గుప్తా,గుడిపల్లి రవికుమార్ గుప్తా వలకొండ విజయ్ కుమార్,సూరి శెట్టి చంద్రశేఖర్ ఆకుతోట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు ఆర్థికసాయం చేసిన పుట్టి సందీప్



**రామాయంపేట,మే20(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ఆరో వార్డు చాకలి బస్తీలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనాపురం వెంకటి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన కూతురు నిరుపేద వధువు హేమలతకు రేపటి రోజున బుధవారం జరుగునున్న వివాహానికి ముందస్తుగా మంగళవారం ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ ఆయన తల్లి పుట్టి బాలమణి జ్ఞాపకార్థం రూ.25 వేల ఆర్థికసాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామాయంపేట పట్టణంలో అకాల మరణం చెందిన బాధిత కుటుంబాలకు తాను ఆర్థిక సహాయం చేసినట్లు అదేవిధంగా కడు నిరుపేద కుటుంబంలో ఉన్నటువంటి నిరుపేద వధువులకు తాను ఇంకా ఆర్థిక సాయం చేయడానికి తాను ముందుకు వస్తున్నట్లు తెలిపారు.తన తల్లి పుట్టి బాలమణి జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నారని తెలియజేశారు.ఈ వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన పుట్టి సందీప్ కు వార్డు ప్రజలు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి,మే19(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో రౌడీయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు.ఆయన జిల్లాలోని రౌడీషీటర్ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రౌడీ షీటర్లపై ప్రత్యేక ఉంటుందని హెచ్చరించారు.ఆరు నెలలకు ఒకసారి రౌడీ మేళా కార్యక్రమం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.రౌడీయిజాన్ని ప్రోత్సహించే చర్యలకు జిల్లాలో చోటు లేదని ఎస్పీ తెలిపారు. రౌడీషీట్లు ఉండి మరల నేరాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ప్రజలను బెదిరించడం డబ్బులు వసూలు చేయడం ఇన్సాత్మక చర్యలు చేయడం లాంటి నేరాలను పూర్తిగా మానుకోవాలని ఎస్పీ తెలిపారు మంచి ప్రవర్తన కనబరిచిన వారి రౌడీషీట్లు మాత్రమే తొలగిస్తామని అన్నారు.గంజాయి రౌడీయిజం హత్యలు,హత్య హత్యలు గొడవలు మొదలైన అసాంఘిక కార్యకలాపాల్లో పాల్పడుతున్న రౌడీ శీటర్లపై పిడి యాక్టివ్ కూడా పెడతామని ఆయన హెచ్చరించారు.అలాగే భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిది

**ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి**



**కామారెడ్డి,మే19(సూర్య రేఖ)**రాజంపేట మండలంలోని స్థానిక రైతు వేదికలో మండలానికి చెందిన 6మంది లభిద్దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి ఒక్క నిరుపేద ప్రజలకు వరం లాంటిదని ప్రతి ఒక్క మధ్యతరగతి నిరుపేద ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.నిరుపేద ప్రజలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి పొందాలని ఆయన తెలిపారు.ఎప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు తనను నేరుగా కలవవచ్చని పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ,ఆరే లక్ష్మయ్య,బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి,రాజంపేట గ్రామ అధ్యక్షుడు రాము,పిట్ల శీను,బిజెపి మండల నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గుల్జార్ హౌస్ లో మృతి చెందిన బాధితులకు సంతాపం ప్రకటించిన ఎంపీలు







**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)** హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ లో ప్రమాదవశాత్తు జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్ పల్లికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన మరణించడం చాలా బాధాకరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లిలోని ఎస్ఎన్‌సీ కన్వెన్షన్ లో నిర్వహించిన సంతాప సభ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్,చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జ్,తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాధితులకు శ్రద్ధాంజలి ఘటించి భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఒకే కుటుంబానికి చెందిన వారందరూ చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు.ఈ సంఘటన యావత్ సమాజాన్ని అందర్నీ కలిచి వేసిందని,దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే సమగ్రమైన విచారణ జరిపించి నిజనిజాలు బయటపెట్టాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా పునరావృతం కాకుండా సమగ్రమైన ప్రాణాళికను ప్రభుత్వం సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. సహాయక చర్యలు చేపట్టారు.అనే అంశాలపై పూర్తి స్థాయిలో,నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు.ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించడం చాలా బాధాకరమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్ హౌస్ లో ప్రమాదవశాత్తు జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్ పల్లికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన మరణించడం చాలా బాధాకరమని తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన వారందరూ చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు.ఈ సంఘటన యావత్ సమాజాన్ని అందర్నీ కలిచి వేసిందని,దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే సమగ్రమైన విచారణ జరిపించి నిజనిజాలు బయటపెట్టాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా పునరావృతం కాకుండా సమగ్రమైన ప్రాణాళికను ప్రభుత్వం సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పర్ పల్లి భరత్ నగర్ కు చెందిన ఒకే కుటుంబంలోని 17మంది మరణించడం చాలా బాధాకరమన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ... గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాద ఘటన బాధాకరమన్నారు.మృతుల చిత్ర పటాల వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.ఒకే కుటుంబానికి చెందిన వారందరూ చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా బీజేపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానివ్వడం జరిగింది.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు.

## వేములవాడ నుండి ముంబై ఏసీ బస్సు ప్రారంభం

**పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే20(సూర్యరేఖ):** దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ నిత్యం జనాలతో రద్దీగా ఉండే ప్రదేశం,ఇండియాలో ఎక్కడి నుండో భక్తులు ఇక్కడికి వస్తారని మంగళవారం వేములవాడ గుడి ప్రాంగణం వద్ద వేములవాడ టూ ముంబై వరకు వెళ్ళే స్లీపర్ బస్సులను రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విఫ్ అదిశ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ముంబైలో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణానికి ఇబ్బందులు కలగకుండా ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్ ప్రారంభించుకున్నామని,రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి,ప్రతి పుణ్య క్షేత్రం నుంచి బస్సు లు వేస్తామని అన్నారు.ఆర్టీసీలో కొత్త నియామకాలు,కొత్త బస్ లు కొనుగోలు చేస్తామని తెలిపారు.ముంబై వెళ్ళే ప్రయాణికులకు,పట్టణ ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి.గీతే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్లు,డిపో మేనేజర్లు,ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం



**మందమర్రి,మే20(సూర్య రేఖ)** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం రావడంలో ప్రత్యక్షంగా మొదటి నుంచి శ్రమించిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తుందని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,పీసీసీ సెక్రటరీ రాంభూపాల్ లు స్పష్టం చేశారు.చెన్నూర్ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకట స్వామి ఆదేశానుసారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సంస్థాగత ఎన్నికల సమావేశంలో మందమర్రి బ్లాక్ కు సంబంధించి సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మందమర్రి పట్టణ,మండలంలోని క్యాతనపల్లి పట్టణ,మండల అధ్యక్షులు, పట్టణ,గ్రామ కమిటీ,వార్డు అధ్యక్షుల కొరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,పీసీసీ సెక్రటరీ రాంభూపాల్ విచ్చేసి దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ..పార్టీ సంస్థాగత ఎన్నికలలో ప్రక్రియలో భాగంగా 2017 సంవత్సరం ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అప్పటి అధికార పార్టీపై ధర్నాలు,రోడ్డు రాస్తారోకోలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని వారు స్పష్టం చేశారు.పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా సముచిత స్థానం కలుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి బ్లాక్ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు రామకృష్ణాపూర్ క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు,మందమర్రి మండల అధ్యక్షులు,వివిధ గ్రామాల నాయకులు,పట్టణాలకు చెందిన నాయకులు మహిళా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం దేశానికే రోల్ మెడల్

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి,మే20(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మెడల్ గా నిలుస్తుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు. భూభారతి ద్వారా అధికారులు తప్పక త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తారని ఆమె వివరించారు.అలాగే ప్రతి పేదవాడికి గూడు ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టారని ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియ అని ఆమె తెలిపారు.మొదటి విడతలో రానివారు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆమె అన్నారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏ ఇబ్బందీ రానీయకుండా జిహెచ్ఎంసి పటిష్టచర్యలు..

**వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు..**

**సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్**




**రాజేంద్రనగర్,మే20(సూర్యరేఖ)**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఏసీపీ టీపీఎస్ ఏఎంఓ హెచ్,జవాన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...ప్రస్తుతం వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.స్థానికంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.వర్షాకాలంలో తలెత్తే డ్రైనేజీ పారిశుద్ధ్యంపై దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఇతర ప్రాంతాల కంటే రాజేంద్రనగర్ సర్కిల్ ముందంజ లో ఉన్నట్లు తెలిపారు.వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ఒక్కో రంగంపై ప్రత్యేక దృష్టిసారిస్తూ ప్రణాళికాబద్ధంగా ప్రగతిని సాధిస్తున్నామని తెలిపారు. సమస్యలపరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డేంజర్‌జోన్‌లోని ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి**

**తాడిచర్లలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**

**మంథని :** ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పుల వలన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి అన్నారు. బుధవారం తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ పాత గ్రామపంచాయతీ ఆవరణంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. బ్లాస్టింగ్ జోన్ దగ్గరగా ఉండి డేంజర్ జోన్ లో నివసిస్తున్న గ్రామస్తులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

## ఒకప్పుడు కూరగాయలు అమ్మాడు..
# ఇప్పుడు స్టార్ యాక్టర్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది నటులు తమ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. వీరిలో చాలా మంది బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారే. తమ స్వయం కృషితో సినిమా ఇండడస్ట్రీలో స్టార్స్ గా వెలుగొందిన వారే. ఈ ప్రముఖ నటుడు కూడా సరిగ్గా ఇదే కోవకు చెందుతాడు. ఈ నటుడు ఒకప్పుడు వాచ్‌మెన్‌గా పని చేశాడు. కెమిస్ట్‌గా పనిచేశాడు. కూరగాయలు అమ్మాడు.. ఇలా ఎన్నో రకాల పనులు చేశాడు. అదే సమయంలో సినిమా ఆడిషన్స్ కు హాజరయ్యాడు. మొదట అన్నింటా తిరస్కరణలే. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాడు. మొదట చిన్న చిన్న సినిమాల్లో అవకాశం వచ్చింది. ఎలాంటి మొహమాటం లేకుండా అన్ని పాత్రలు చేసుకుంటూ వెళ్లిపోయాడు. ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ క్రమంగా స్టార్ నటుడిగా తనను తాను నిరూపించుకున్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ లో ది మోస్ట్ ట్యాలెంటెడ్ అండ్ వెర్స టైల్ యాక్టర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఈ యాక్టర్ బాలీవుడ్ తో పాటు తెలుగు, తమిళ్ భాషల్లోనూ సినిమాలు చేస్తోన్నాడు. తన డిమాండ్, క్రేజ్ కు తగ్గట్టుగానే సినిమాకు కోట్లాది రూపాయలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ఈ నటుడి ఆస్తి సుమారు రూ. 200 కోట్లకు పైగానే ఉంటోంది. ఇక రాజభవనం లాంటి ఇల్లు, లగ్జరీ కార్లు ఇలా తన పడిన కష్టానికి ఇప్పుడు లగ్జరీ లైఫ్ ను ఆస్వాదిస్తున్నాడీ స్టార్ యాక్టర్. అతను మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ఆ మధ్యన విక్టరీ వెంకటేష్ నటించిన సైంధవ్ సినిమాలో విలన్ గా నటించాడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. అలాగే ఈ మధ్యన పలు దక్షిణాది సినిమాల్లోనూ మెరుస్తున్నాడు. ఇటీవల ఓ సందర్భంగా మాట్లాడిన నవాజుద్దీన్ తన సినిమా ప్రయాణం గురించి తన అనుభవాలను పంచుకున్నాడు. ‘వడోదరలో ఒక నాటకం చూసినప్పుడు నాకు తొలిసారి నటనా అభిరుచి కలిగింది. ‘మేము మా కుటుంబంతో కలిసి రాంలీలా నాటకం చూసే వాళ్లం. అదే నాకు నటనతో తొలి పరిచయం. నా స్నేహితుడు ఒకరు రామ్ పాత్ర పోషించాడు. వేదికపై అతన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. అప్పుడు రాముడి పాత్రలో నన్ను నేను ఊహించుకునేవాడిని’ అని నవాజుద్దీన్ అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. కాగా కళాశాల చదువు పూర్తి చేసిన తర్వాత, నవాజుద్దీన్ వడోదరలో కెమిస్ట్ గా పనిచేశాడు. అతను అక్కడ ఒక నాటకం కూడా చూశాడు. ఆ రాత్రి, నటుడు కావాలనే కల అతని మనసులో బలంగా నాటుకుంది.ఆ తరువాత, నవాజుద్దీన్ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో అడ్మిషన్ పొందాడు. దీంతో అతని ప్రయాణం ముంబై చేరుకుంది. ‘ నేను ముంబైకి వచ్చినప్పుడు, ప్రతిదీ ఎంత వేగంగా జరుగుతుందో చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ నగరం వేగానికి అలవాటు పడటానికి నాకు ఒక నెల సమయం పట్టింది. నేను ఈ వేగానికి ఎప్పటికీ అలవాటు పడలేనని అనుకున్నాను’ అని అప్పటి అనుభవాలను గుర్తు తెచ్చుకున్నాడు నవాజుద్దీన్.






# విడుదల తేదీ ప్రకటించిన ‘రానా నాయుడు’ సీజన్ 2

టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్. అయితే ఇప్పుడు తాజాగా విడుదల అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ వెబ్ సిరీస్‌ను జూన్ 13న నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కొత్త సీజన్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటించబోతుండగా.. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నాడు.

# ‘వార్ 2’ టీజర్‌కి సూపర్ రెస్పాన్స్

## అభిమానులకు ఎన్టీఆర్ కృతజ్ఞతలు

నేడు నందమూరి అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కావడంతో ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఆయన నటిస్తున్న వార్ 2 నుంచి చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు ఇతర సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. అయితే ఈ టీజర్‌కి వస్తున్న రెస్పాన్స్‌కి సంబంధించి తన అభిమానులకు జూనియర్ ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఒక నోట్ విడుదల చేశాడు. జూనియర్ ఎన్టీఆర్ తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినీ ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, ఎప్పుడూ అభిమానులే ముందుగా గుర్తుకొస్తారని ఆయన అన్నారు. “నాకు నిరంతరం తోడుగా ఉండి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నా ప్రియమైన అభిమానులకు ధన్యవాదాలు” అని ఆయన పేర్కొన్నారు. ‘వార్ 2’ టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడం పట్ల జూనియర్ ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. “వార్ 2 టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఆగస్టు 14న మీరందరూ సినిమాను చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని ఆయన తెలిపారు. అలాగే, తన శ్రేయోభిలాషులు, మీడియా, చిత్ర పరిశ్రమలోని సహోద్యోగులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. “నా శ్రేయోభిలాషులందరికీ, మీడియాకు, చిత్ర పరిశ్రమలోని నా సహోద్యోగులకు మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు బిగ్ థాంక్యూ. ఎప్పటికీ కృతజ్ఞుడిని” అంటూ తన ప్రేమను తెలియజేశారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ‘దేవర’ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.






# తీవ్రమైన గాయాలతో రాశి ఖన్నా..

హీరోయిన్ రాశి ఖన్నా స్వల్పంగా గాయపడ్డారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఆమె షేర్ చేశారు. ఒక సినిమా షూటింగ్‌లో కథ డిమాండ్ మేరకు చాలా రిస్క్ ఉన్న యాక్షన్ సీన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. రీసెంట్‌గా ‘ది సబర్మతి రిపోర్ట్’తో మెప్పించిన ఆమె ‘ఫర్జీ2’ వెబ్ సిరీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ఆమెకు గాయాలు అయినట్లు సమాచారం. గాయాలతో ఉన్న ఫోటోలు షేర్ చేసిన రాశి ఖన్నా ఇలా చెప్పుకొచ్చింది. ‘ఒక్కోసారి కథ డిమాండ్ చేస్తే గాయలను కూడా లెక్కచేయకూడదు. ఈ క్రమంలో మీ గాయాలు కూడా ఒక్కోసారి మీ శరీరం, మీ శ్వాస మీద ప్రభావం చూపవచ్చు.’ అంటూ పోస్ట్ చేసింది. షూటింగ్‌లో చిన్నచిన్న గాయాలైనట్లు రాశి ఖన్నా తెలిపింది. కాగా.. రాశీ ఖన్నా దాదాపు ఒక దశాబ్దం పాటు అనేక తెలుగు, తమిళ స్టార్ హీరోల చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. 2013లో హిందీ చిత్రం మద్రాస్ కేఫ్‌తో అరంగేట్రం చేసిన ముద్దుగుమ్మ.. ఆ తర్వాత సౌత్ సినిమాల్లోకి ప్రవేశించింది. ఎందుకంటే ఆమెకు హిందీలో కలిసి రాకపోవడంతో సౌత్‌వైపు అడుగులేసింది. అయితే 2022లో రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ అనే సైకలాజికల్ క్రైమ్ సిరీస్‌తో హిందీ పరిశ్రమలో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రంలో అజయ్ దేవగన్‌తో కలిసి నటించింది. ప్రస్తుతం తెలుగులో తెలుసు కదా అనే చిత్రంలో కనిపించనుంది. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ సరసన నటిస్తోంది. ఇందులో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి కూడా హీరోయిన్‌గా చేయనుంది.

## సుమంత్ అనగనగా చిత్రానికి ప్రేక్షకులు ఫిదా..

# స్ట్రీమింగ్ మినిట్స్‌లో రికార్డ్ ఫీట్

టాలీవుడ్ యాక్టర్ సుమంత్ లీడ్ రోల్‌లో నటించిన ఈటీవీ విన్ ఒరిజినల్ చిత్రం అనగనగా సన్నీ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో సుమంత్ వ్యాస్ సార్‌గా నటించాడు. అనగనగా మే 15న ప్రేక్షకుల ముందుకొచ్చిందని తెలిసిందే. ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నిజాయితీతో కూడిన స్టోరీ టెల్లింగ్, సుమంత్ ఇతర సహాయ నటీనటుల మధ్య సాగే భావోద్వేగపూరిత సన్నివేశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కాగా ఈ చిత్రం అరుదైన మైల్‌స్టోన్‌ను చేరుకుంది. అనగనగా 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి సక్సెస్‌ఫుల్‌గా స్ట్రీమింగ్ అవుతోంది. కొత్తదనంతో కూడిన సినిమాలు చేసే విషయంలో ఎప్పుడూ ముందుండే సుమంత్ సరైన కథతో ప్రేక్షకుల ముందుకొచ్చి అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో కాజల్ చౌదరి హీరోయిన్‌గా నటించగా.. మాస్టర్ విహర్ష్, అవసరాల శ్రీనివాస్, అనుహాసన్, రాకేశ్ రాచకొండ ఇతర కీలక పాత్రల్లో నటించారు. చందు రవి సంగీతం అందించాడు.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,